RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com
ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 207 ఆదివారం, డిసెంబర్ 07 2025, పేజీలు - 8 వెల : 3/-




# పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్


**నల్లగొండ, డిసెంబరు6 :** తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు.కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ మేం రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. (శనివారం) దేవరకొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి.'కేసీఆర్ పాలనలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.రేవంత్డ బుల్ బెడ్‌రూం ఇళ్లు మాటఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్



పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటల ఉచిక కరెంట్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాలలేదా కేసీఆర్?. కేసీఆర్ వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా కేసీఆర్? కేసీఆర్.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం %దీ=ా%ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగింది. గతంలో కేసీఆర్ మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ని కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. కేసీఆర్ పగబడ్డి ఎస్ఎల్‌బీసీను నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరు అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీని పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడింది

**అమరావతి, డిసెంబరు6 :** పలు కీలక సమీక్షలు, వన్ టు వన్ భేటీల ద్వారా దాదాపు అందరి ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని సూచించారు. ఇవాళ(శనివారం) అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.పతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని పేర్కొన్నారు. బీజేపీకి ఆర్ఎస్ఎస్ ఎలాంటి పదవులు ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేస్తోందని ప్రస్తావించారు. అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని సూచించారు సీఎం చంద్రబాబు.విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు నేతలు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు జగన్ మాట్లాడే అర్థం పర్థం లేని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




# ఇక్కడి నుంచే పోరాటం మొదలుపెడదాం

**హైదరాబాద్ :** ఈ దేశంలో ప్రపంచంలోనే అత్యంత కుబేరులు ఉన్నారని.. అలాగే అత్యంత పేదరికం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల కన్నా ఈ రౌండ్ టేబుల్ మీటింగ్‌లో అర్థవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఈరోజు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. ఆ మహనీయుడు అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించామన్నారు.ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని కేటీఆర్ తెలిపారు. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని పేర్కొన్నారు. ఈ దేశంలో 92 శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. పేదవారి సంక్షేమాన్ని కేసీఆర్ ఎన్నడూ విస్మరించకుండా మానవీయ కోణంలో ఆలోచించారని తెలిపారు. సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్లలో రూ. 3500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తుచేశారు. కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారని గుర్తుచేశారు. కనీసం పాలకుల్లో చలనం వస్తుందని కేసీఆర్ ఆనాడు పార్టీ తరఫున సాయం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పరంగా సాయం చేశారని తెలిపారు.నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయ్యిందని తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకు రాబట్టే ఫలితాలు సాధించిందని పేర్కొన్నారు. అలాంటి వాటిపై ఈ దేశంలో చర్చ జరగదని అన్నారు. అన్నింటికీ మందు పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వకపోవడమే అని తెలిపారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని అన్నారు.



## జేఈఈ మెయిన్‌కు
### 14.5లక్షల దరఖాస్తులు



**హైదరాబాద్ :** జేఈఈ మెయిన్‌కు ఈ సారి రికార్డుస్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. ఈ ఏడాది జేఈఈ మెయిన్-1కు హాజరయ్యేందుకు 14.5లక్షల మంది విద్యార్థులు దరఖా స్తు చేసుకున్నారు. నిరుడు 13.11 మంది దరఖాస్తు చేసుకోగా, ఈ సారి 1.4లక్షల మంది అధికంగా దరఖాస్తులు సమర్పిం చారు. జేఈఈ మెయిన్ -1 దరఖాస్తుల గడువు నవంబర్ 27తో ముగిసింది.జనవరి 21 నుంచి 30 వరకు పరీక్షలు నిర్వహిం చనున్నారు. జేఈఈకి దరఖాస్తు చేసే వారి సంఖ్య పెరుగుతుండటంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) కొత్త పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసింది. ఈ సారి తెలంగాణలో కొత్తగా ఆదిలాబాద్, పెద్దపల్లి, కోదాడలో పరీక్షాకేం ద్రాలుఏర్పాటు చేసినట్టు ఎన్టీఏ వెల్లడించింది.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యంతో పాటు.. కొత్త రేషన్ కార్డుల పంపిణీని నిరంతరంగా కొనసాగిస్తోంది. నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు.నల్గొండ జిల్లాలోనే లక్ష రేషన్ కార్డులుమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దేవరకొండ నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని మంత్రి గుర్తు చేశారు. అయితే.. తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో 14 వేల రేషన్ కార్డులను అందించినట్లు తెలిపారు.ఒక్క నల్గొండ జిల్లాలోనే లక్షకు పైగా రేషన్ కార్డులను మంజూరు చేశామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. పేదలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించి వారి ఆకలి తీరుస్తున్నామని పేర్కొన్నారు. రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దీనికోసం దరఖాస్తు చేసుకోవచ్చని.. ప్రభుత్వం త్వరలోనే వాటిని పరిశీలించి మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, అలాగే బస్సులకు యజమానులుగా మహిళలను చేసేందుకు చర్యలు వంటి పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈ సందరరేగా విపక్షాల విమర్శలను పట్టించుకోవద్దని.. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని మంత్రి ప్రజలను కోరారు.



# కేసీఆర్, బీఆర్ఎస్ మీద
## ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేంటి

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు.విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు.అనాలోచిత నిర?యాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు.



# లోక్‌సభలో చరిత్ర తిరగరాసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



**వరంగల్ :** తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ మూడు దశాబ్దాల తర్వాత ఒకేసారి రెండు కీలకమైన ప్రైవేట్ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఒక విశేష పరిణామంగా నిలిచింది. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మహిళల ఆరోగ్యం, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా ఈ చారిత్రక అడుగు వేశారు. ఈ రెండు బిల్లులను లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదిం చింది. 1. నెలసరి ప్రయోజన బిల్లు 2024 4 రోజులు పెయిడ్ లీవ్స్ డిమాండ్. డాక్టర్ కడి యం కావ్య ప్రవేశపెట్టిన బిల్లులలో నెలసరి ప్రయోజన బిల్లు 2024 ) అత్యంత కీలకమైనది. ఉద్యోగినులకు నెలసరి సమయంలో 4 రోజులు వేతనంతో కూడిన సెలవులు తప్పనిసరి చేయా లని ఈ బిల్లు కోరుతోంది. పనిచేసే ప్రదేశాలలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు, అందుబా టు గదులు, శుభ్రమైన రెస్ట్‌రూములు, తగిన ఆరోగ్య వసతులు కల్పించాలని చట్టపరమైన నిబంధనలను ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత , భద్రత ద ృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. ఉల్లంఘించే కంపెనీలకు భారీగా జరిమానాలు విధించాలని బిల్లులో పేర్కొన్నారు.ఇప్పటికే కరా?టక, బిహార్, ఒడిషా వంటి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తుండగా, ఈ బిల్లు ద్వారా దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో కూడా ఈ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్‌కు బలం చేకూరుతుంది.

# ఏం చేశారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతున్నారు

**యాదాద్రి, డిసెంబరు6 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాతీర్పును వంచించినందుకు విజయోత్సవాలు జరుపుతున్నారా? అని నిలదీశారు. (శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్ రెడ్డి. కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా..?%ూ% మహిళకు రూ. 2500 ఇవ్వనందుకా..? ప్రజాపాలన విజయోత్సవాలు అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపణలు చేశారు. భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను భూములు అమ్మే ఇస్తున్నారని ఆక్షేపించారు. ఎన్టీపీసీ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రీజనల్ రింగ్ రోడ్డు 50 శాతం పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపనుందని ప్రస్తావించారు.ఆఫ్రికా దేశంలోని మాలిలో కిడ్నాప్‌నకు గురైన తన కుమారుడును సురక్షితంగా తీసుకురావాలని కిషన్‌రెడ్డికి నల్లమాస ప్రవీణ్ గౌడ్ తండ్రి జంగయ్య వినతిపత్రం అందజేశారు. సురక్షితంగా తీసుకువచ్చేందుకు కేంద్రం తరఫున అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు కిషన్‌రెడ్డి.



# తార కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు






**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. భారత రాజ్యాంగ నిర్మాత , అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరము క ృషిచేసిన మహానుభావుడు, అస్ప ృశ్యతను పూర్తిగా నివారించాలని లక్ష్యముతో పోరాటం చేసినటువంటి వ్యక్తి, నిమ్న కులాల హక్కులకై నిరంతరము పోరాడిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలిపినారు. అదేవిధంగా అంబేద్కర్ మహిళా సాధికారిక కొరకు, మహిళల సమానత్వం కొరకు, హక్కుల కొరకు నిరంతరము పోరాటము చేసి అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచినటువంటి వ్యక్తిని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ సుమతీదేవి, అధ్యాపక బ ృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్ర స్థాయిలో ఎంపికైన తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**మెదక్ జిల్లా కేంద్రం లోని వెస్లీ ఉన్నత పాఠశాలలో 4,5 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని చక్కని ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. "వ్యర్థ పదార్థాల నిర్వహణ... ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం" అనే అంశంపై బి.మహతి ( తొమ్మిదవ తరగతి) తయారు చేసిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.అలాగే ..." ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ" అనే అంశంపై జరిగిన చర్చా సమూహం (సెమినార్) లో నిర్మాణాత్మక చర్చ ద్వారా పి.చిన్మయి ( తొమ్మిదవ తరగతి) జిల్లా స్థాయి త ృతీయ బహుమతిని అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష , డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త,భరత్,మౌనిక, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**






**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్**
అణగారిన వర్గాల స్వేఛ్ఛ సామాజిక న్యాయం,సమానత్వం సాధనకు మార్గదర్శిగా భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ప్రజాస్వామ్య భారత ప్రస్థానానికి మార్గదర్శి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలుపుతూ అణగారిన వర్గాల స్వేఛ్ఛ సామాజిక న్యాయం,సమానత్వం సాధనకు మార్గదర్శిగా భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్, రేగు రాజు కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారా మణ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బత్తుల శివ కుమార్ యాదవ్,కొడే మహేష్ కురుమ, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, ఐ ఎన్ టి యూ సి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య గౌడ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల నాగభూషణం, రామన్నగారి సంతోష్ గౌడ్,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,గార్డస్ నరేందర్, కనకాల శివకుమార్ బిపిటి రాజు, సాయిరెడ్డి గారి సత్తి రెడ్డి,దుబ్బ రామస్వామి ముదిరాజ్,ధాత్రిక లింగం వంజరి,మేకల రాజశేఖర్ రెడ్డి బబ్లూ,నడికొప్పు రంజిత్ ముదిరాజ్,జీడిపల్లి శివకుమార్, జీడిపల్లి రామక ృష?,పేగుడ శ్యామ్, మరిగెల బాబు,కనకాల శ్రీనివాస్, గాజుల ఆంజనేయులు, మహమ్మద్ ఆరిఫ్,మరియాల గణేష్, గాజుల ఆంజనేయులు, పానుగంటి కిషోర్,నర్సింగ్ రావు, ఎర్ర విజయ్ రావు మేడ్చల్ మున్సిపాలిటీ పుర ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# జై కురుమ జై జై కురుమ జై జై చండీశ్వర

**- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ కురుమ కుల బాంధవులకు**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్,** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ కురుమ కుల బాంధవులకు తెలియజేయునది ఏమనగా పరిసర ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని విషయం మనందరికీ తెలిసిందే, ఈ యొక్క ఎన్నికలల్లో మన కురుమ కుల బాంధువులు ఏ పార్టీ వారైనా ఏ ఏరియా వారైనా సర్పంచ్ కు కానీ వార్డు మెంబర్ కు కానీ పోటీ చేస్తున్నట్లు తెలిస్తే, మన వాళ్ళు పోటీ చేసే వార్డులో గ్రామంలో మనతో అయినంత ప్రచారం చేసి ఆ ఏరియాలో మనకు తెలిసిన వాళ్ళు ఉంటే మనకు తెలిసిన వాళ్ళతో మన కురుమ కుల బాంధువులకు ఓటు వేయించాలి అని నాయొక్క మనవి,కావున తెలంగాణ రాష్ట్ర,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా,గ్రేటర్ హైదరాబాద్ కురుమ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,కురుమ సంఘం నాయకులు,కురుమ యువత, కురుమ మహిళలు,కురుమ విద్యార్థి,విద్యార్థీనీలు కురుమ కుల బాంధవులు ప్రతి ఒక్కరూ తమకు కుదిరిన సమయంలో మన కురుమ కుల బాంధువుల గెలుపు కోసం క ృషి చేయాలని నాయొక్క మనవి.జై కురుమ జై జై కురుమమీ కొడే మహేష్ కురుమజిల్లా కురుమ యువ నాయకులు,

# శంకర్ పల్లి లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి







**వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి పట్టణంలోని లిటిల్ స్టార్ హైస్కూల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నీ శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ సంజిత్ కుమార్ మాట్లాడుతూ బాబాసాహెబ్'గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డిసెంబరు 6, 1956లో కన్నుమూశారు. ఆయన వర్ధంతిని ఏటా 'మహాపరినిర్వాన్ దివస్'గా జరుపుకుంటున్నా మని తెలిపారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ చివరి వరకూ పోరాటం చేశారన్నారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టంధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, జాతీయోద్యంలో దళిత నాయకుడు, వ ృత్తి రీత్యా న్యాయవాది, భౌద్ధుడు, తత్వ శాస్త్రవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగిడు, రచయిత, అర్థశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అన్నారు. బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురై. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంక ృషితో స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ తన జీవితకాలం అణగారివర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు పాటుపడ్డారని విద్యార్థులకు వివరించారు. అందరు కూడా అంబేద్కర్ జీవిత విశేషాలు తెలుసుకొని అయన లాగా జీవితంలో గొప్పగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలా పాఠశాల కరెస్పాండెంట్ సంజిత్ కుమార్, ప్రిన్సిపాల్ స్వర?లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# బొల్లారం పీస్ లిమిట్ పరిధి లో కార్డాంసెర్చ్



**వస్తావా తెలంగాణ డైలీ న్యూస్** గౌరవ హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వీసి సజ్జనర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిన్న (5.12.2025) రాత్రి 10:30 గంటల నుంచి ఒంటిగంట వరకు ఆపరేషన్ కవచ్ లో భాగంగా బొల్లారం పీఎస్ పరిధిలోని జనప్రియ రోడ్డులో బొల్లారం ఇన్స్పెక్టర్ కె రవికుమార్ ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించడం జరిగింది దీనిలో మొత్తం 50 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో డిఐ బొల్లారం ప్రభాకర్, ఎస్ఐలు సాయి క ృష? , రామక ృష? , రజిని మహిళా ఎస్సై, ఒక ముగ్గురు ఏఎస్ఐలు, మరియు 42 మంది పోలీసులు పాల్గొన్నారు. డౌటన్ బజార్ యందు కవాతు నిర్వహించడం జరిగింది. మొత్తంగా ఈ యొక్క వెహికల్ చెకింగ్ యందు టూ వీలర్స్ 31 త్రీ వీలర్స్ రెండు ఫోర్ వీలర్స్ ఒక నాలుగు మొత్తం 37 వాహనాములను సీజ్ చేయడం జరిగింది. వీటిలో కొన్నిటికి సరైన పత్రాలు లేకపోవడం మరికొన్నిటికి నెంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం , రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ సరైన నెంబర్ లేకుండా మొదలగు కారణాలతో.

# అంబేద్కర్ జయంతికి నివాళులు అర్పించినా జవహర్ నాగర్ బీజేపీ నాయకులు

**-జవహర్ నగర్ డంప్ యార్డ్ పై పార్లమెంట్ లో గలమెత్తిన ఎంపీ రాజేందర్.**





**మేడ్చల్ జిల్లా కాప్రా** మండలం జవహర్ నాగర్ లోని డంపింగ్ యార్డు వల్ల లక్షల మంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పును కూడా లెక్కచేయకుండా, వాతావరణ కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని, భూ కాలుష్యాన్ని చేస్తూ ప్రజల ప్రాణాలతో, ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న రాంకీ సంస్థ డంపింగ్ యార్డ్ పై ఢిల్లీలోని పార్లమెంటు వేదికగా ప్రసంగించారు. అలాగే జవహర్ నగర్ బీజేపీ నాయకులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చౌరస్తాలో ఉన్నా అంబే ద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ శాఖ అద్యక్షులు ఖాళీకోట కమలాకర్, బీజేపీ ఓబీసీ నాయకులు మహేందర్ యాదవ్, ఓబీసీ రాష్ట్ర అది . కార ప్రతినిధి రంగుల శంకర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలి :సర్పంచ్ అభ్యర్థి మన్నే కళ్యాణ్




**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది నవీన్ :** గ్రామాభివ ృద్ధికి పాటుపడేలా ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని మనోహరాబాద్ మండలం కోనయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మన్నే కళ్యాణ్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఒక అవకాశం ఇస్తే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తానని తెలిపారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని యువతకు విద్య, ఉద్యోగ కల్పనకు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా క ృషి చేస్తానని, గ్రామంలో ఉన్న గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా క ృషి చేస్తానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలు యువత, రైతులకు లబ్ధి పొందాలంటే ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ట్రంక్‌లైన్ పూడికతీతకు రూ.1.98 కోట్ల నిధులు మంజూరు

**-రామంతాపూర్, హబ్సిగూడ కాలనీవాసులకు మంజూరు పత్రాలను అందజేసిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం రామంతాపూర్, హబ్సి గూడ డివిజన్లకు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ట్రంక్‌లైన్‌లో పూడిక తీత పనులకు ఏకంగా రూ.1.98 కోట్ల నిధులను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ మంజూరు చేసింది. సూపర్ సక్కర్ మిషన్ తో ఈ పనులను చేపట్టనున్నారు .నిధుల మంజూరుకు సహకరించి, ఈ ప్రాంత అభివ ృద్ధికి క ృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మరియు కేటీఆర్ నగర్ కమాన్ నుండి రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీ రామ కాలనీ వరకు 900 మి.మీ వ్యాసం సీవర్ లైన్, రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీ రామ కాలనీ నుండి వాసవి నగర్ స్ట్రీట్ నెం.4 వరకు 600 మి.మీ, వాసవి నగర్ స్ట్రీట్ నెం.4 నుండి రామ్ రెడ్డి నగర్ స్ట్రీట్ నెం.9 వరకు 450 మి.మీ సీవర్ మెయిన్‌ల డీసిల్టింగ్ పనులను చేపట్టనున్నారు. ఈ పనులను ఆధునిక టెక్నాలజీతో 4000 సెం.మీ/గం వెక్యూమ్ కలిగిన సూపర్ సకర్ మెషిన్ ఉపయోగించి కార్టింగ్ లీక్ ప్రూఫ్ కంటైనర్లతో పూడిక తీత పనులను చేయనున్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లలోని కాలనీవాసులకు నిధుల మంజూరు పత్రాలను అంద చేశారు. త్వరలోనే పనులను చేపట్టనున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మంత్రి అశోక్ నివాసంలో అయ్యప్ప శరణు ఘోష

**- ముఖ్య అతిథులుగా గూడెం మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్, సురేందర్ గౌడ్**



**జిన్నారం, డిసెంబర్ 6** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామం అంబేద్కర్ కాలనీలో మంత్రి అశోక్, కన్నయ్య ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం శనివారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మాదారం అంబేద్కర్ కాలనీ మార్మోగింది. సత్యనారాయణ, వినోద్ గురుస్వాములు అర్చకులు 18 మెట్ల పూజ, గణపతి, కుమారస్వామికి అభిషేకం, అర్చనలు చేశారు. మహ పడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప శరణు ఘోషతో మంత్రి నివాసం దద్దరిల్లింది. ఆద్యంతం అయ్యప్పను కొలుస్తూ ఉర్రూతలూగించారు. నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఇతర గ్రామాల నుంచి వచ్చిన స్వాములను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాళ్లని ఘనంగా స్వాగతించి, సత్కరించిన మంత్రి అశోక్ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... అయ్యప్ప మాలధారణ పవిత్రంగా మారుతుందని, మానవ జీవితం భక్తి మార్గంతో సమాజానికి అయ్యప్ప దీక్ష ఎంతో దోహదపడుతుందన్నారు.అనంతరం మంత్రి అశోక్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాం చేయటం అభినందనీయమని, ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీవాసులు, భక్తులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ఉచిత కంటి వైద్య శిబిరం, 25వ శనివారం అన్నసమారదన

**కూకట్ పల్లీ డిసెంబర్ 06 (వాస్తవ తెలంగాణ)** కూకట్‌పల్లి భాగ్యనగర్ లో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం, చూపు మందగించిన వారికి వెలుగునివ్వడం ఎంతో సంత ృప్తినిస్తోందని, అమ్మానాన్నల పేరుతో చేస్తున్న ఈ సేవలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదని మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కీ.శే. దాసరి శ్రీనివాస్ రావు, ప్రసన్న జ్ఞాపకార్థం ఆయన చేపట్టిన సేవా యజ్ఞం శనివారంతో 25వ వారానికి చేరుకుంది. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ భాగ్యనగర్ కాలనీలోని జేసీ బ్రదర్స్ వెనుక ఉన్న ప్రాంగణంలో నిర్వహించిన 25వ వారం అన్నసమారాధన, ఉచిత కంటి వైద్య శిబిరం దిగ్విజయంగా ముగిశాయి. గ్లోబల్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి జరిగిన ఈ శిబిరంలో సుమారు 125 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ తిరుమలరావు, గ్లోబల్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ మాధవి చౌదరి పర్యవేక్షణలోని వైద్య బ ృందం ప్రజలకు సమగ్ర పరీక్షలు చేసి, ద ృష్టి లోపాలు, గ్లాకోమా వంటి సమస్యలను గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తగు వైద్య సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో దాదాపు 900 మందికి పైగా పాల్గొని భోజనం చేశారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను స్మరించుకుంటూ, సాటివారికి సాయపడాలని రాహుల్ ప్రదీప్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు, వయోజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.



# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

**- సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతా: సర్పంచ్ అభ్యర్థి వడ్డేపల్లి ఆంజనేయులు**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది నవీన్ :** గ్రామాభివ ృద్ధికి పాటుపడేలా ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని మనోహరబాద్ మండలం అగ్రహారం (పిటి) గ్రామ సర్పంచ్ అభ్యర్థి వడ్డేపల్లి ఆంజనేయులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఒక అవకాశం ఇస్తే ఎంపీ రాఘునందన్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తానని తెలిపారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని యువతకు విద్య, ఉద్యోగ కల్పనకు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని, గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా క ృషి చేస్తానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలు యువత, రైతులకు లబ్ది తొందరగా చేరే విదంగా క ృషి చేస్తానని అందుకు మీరు మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థులను కోరారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణ డైలీన్యూస్** కంటోన్మెంట్ /7 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం వార్డు 4 పికెట్ చౌరస్తా, బోయిన్ పల్లి చౌరస్తా,వార్డు 2 రసూల్ పుర లోని అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ భారతదేశానికి వారు చేసిన సేవలను,భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన క ృషిని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారానే భారత దేశంలో బడుగు, బలహీనవర్గాలు విద్య ఉద్యోగ రాజకీయాలలో మెరుగైన అవకాశాలు పొందుతున్నారని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే వారు రచించిన రాజ్యాంగం ద్వారానేనని, ఎన్నో దేశాలు మన దేశ రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకుంటాయని, అటువంటి గొప్ప మహనీయుడు మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్,ప్రభు గుప్త, మారుతి గౌడ్, సత్యనారాయణ, ఆనంద్,శ్రీహరి, వినోద్,నయీమ్,రఫిక్, తౌఫిక్ ,శాంసన్ రాజు, మల్లేష్ , గోమతి ,వందన,స్వాతి, యూసఫ్ భాను పాల్గొన్నారు

# నాగారం హైదరాబాద్ కార్పొరేషన్ లో ల్యాండ్ మార్క్ కన్వర్షన్ లో రన్ వే ఎక్స్ పో ప్రారంభించినా మల్లారెడ్డి

**- ప్రొప్రైటర్ నవనీత ను అభినందించినా మల్లారెడ్డి**








**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** గ్రేటర్ హైదరాబాద్ సికింద్రాబాద్ జోన్ నాగారంలో మేడ్చల్ నియోజకవర్గం నాగారం పరిధిలో ని ల్యాండ్ మార్క్ కాన్వెంషన్ లో రన్ వే ఎక్స్ పో ప్రారంభోత్సవ కార్యక్రమం మేడ్చల్ మల్కాజ్ గిరి మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు.ప్రొప్రైటర్ నవనీత ను మల్లారెడ్డి అభినందించారు. చిన్నా వయస్సులో ఇలా అన్ని ఒకే చోట ఎక్సిబిషన్ మాదిరిగా రన్ వే ఎక్స్ పో ను నిర్వహించడం గొప్పా విషయం అని మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి నవనీతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్,మరియు నాయకులు పెద్దా సంఖ్యలో రన్ వే ఎక్స్ పో కార్యక్రమం లో పాల్గొన్నారు.

# 14వ తేదీన టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభలు

**- జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మార్వో**








**మేడ్చల్ జిల్లా కాప్రా** మండలం నేరేడ్మేట్ లో ఈ నెల 14 న జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా 3వ మహాసభ ల పోస్టర్ ను మల్కాజ్గిరి ఎమ్మార్వో కె వి ఎస్ సీతారాం ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ టిడబ్ల్యూజెఎఫ్ కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు గైడ్లైన్స్ ను తీసుకు రావాలని, అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా జర్నలిస్టుల ందరికీ ఇక్కడేషన్ కార్డులు ఇవ్వాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ జి హరిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కై హెల్త్ కార్డులు మంజూరు చేసి చేయాలన్నారు. జిల్లా కో కన్వీనర్ పి మల్లేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి 700 మంది జర్నలిస్టుల సమస్యలను చర్చించేందుకే ఈనెల 14వ తేదీ ఆదివారం టీ డబ్ల్యూజె ఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి రోజా రాణి మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులకు రాత్రి వేళల్లో కార్యాలయాల నుండి ఇంటికి రవాణా సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా సోషల్ మీడియాలో మహిళా జర్నలిస్టులపై జరుగుతున్న దుష్ ప్రచారంలను ఖండించాలని, ఇటువంటివి చేసే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాజేందర్, సింగం రాజు, మోహన్ రెడ్డి, దుర్గాప్రసాద్, బాల కిషన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వైన్స్ నిర్మించిన వారిపై పీడీ యాక్టీలు నమోదుచేయాలి

**- డిమాండ్ చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్**




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం అహమ్మద్ గూడా అలియాస్ బండ్లగూడ సర్వే నెంబర్ 89 లలో మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న రెండు ఎకరాల 30 గుంటల స్థలంలో 18 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నది.దానిని కూడా కబ్జాచేసి సత్యనారాయణ అనే రిటైర్డ్ ఎస్పీ రైతు బంధు పొందుతున్నారని ప్రేమ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.గతంలో గ్రామస్థులు ఇందులో నిర్మాణ మరమ్మతులు కూల్చినప్పటికీ తిరిగి ఫ్రీ కాస్ట్ వాల్స్ ఏర్పాటు చేసుకుని షెడ్ నిర్మించి, వైన్స్ కు ఆదెకిచ్చారని ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు.గతంలో ప్రభుత్వంలో ఉన్నా ప్రభుత్వ బడా నేతల అండదండలతో కబ్జా చేసి పూర్తిగా తనదే అన్నట్లుగా బోర్డు ను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ స్థలం కొట్టేశారని ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు.,అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు లు చేసిన పట్టించుకోవడం లేదని అందుకే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద ృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.గత ప్రభుత్వ బడా నేతల అండదండలతో కబ్జా కు గురైన ప్రభుత్వ భూములుకొంతా మంది కాపాడే ప్రయత్నంలో బాగంగా, ఇలా అనేక భూములు వెలుగులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఇలాంటి వారి పై వెంటనే పీడీ యాక్ట్ పెట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ యువజన నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ కోరారు.

# డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 69వ వర్ధంతి

**- నివాళులు అర్పించినా కేశెట్టి ప్రసాద్**





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** కాప్ర మండలం ఎస్ రావు నాగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సి ఐ ఎల్ చౌరస్తా లోని అంబేద్కర్ కి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో ఏఎస్ రావు నగర్ డివిజన్ టు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీనియర్ కార్యకర్తలు మహిళ నాయకురాల్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు. మరియు ఈ కార్యక్రమంలో పాకాల రాజుగారు భూపాల్ రెడ్డి,పెద్ది నాగరాజు, తల్లపల్లి మేగరాజు,స్టేట్ ఓబీసీ కన్వీనర్ మేదరి రామలింగం, ముదిగొండ లింగస్వామి ,జిఏ చౌదరి , భద్ర గ్రామ నరసింహ తల్లపల్లి సందీప్ గౌడ్ మామిడి శ్రీనివాస్ సిహెచ్ బాల నరసింహ సాహెబ్ ,ఉపేందర్ రెడ్డి , శ్రీనాథ్ , యాదగిరి రెడ్డి ,సలీం ,జిఎస్ఎన్ రావు రెహమతుల్లా సుభాన్ పీరా ఎస్కే వలి అల్లా బక్షి భవాని మాధవి సునీత రాణి పద్మ విజయలక్ష్మి రాజు విల్సన్ పి సత్యనారాయణ షేక్ జైని, ప్రవీణ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది.

# 8, 9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ - అజెండా ఖరారు




**హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఎజెండా ఖరారైంది. అంగ రంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సులా నిర్వహించేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. రెండు రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు జరగనున్నాయి. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు తరహాలో సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్‌ను ఆవిష్క రించనున్నారు.ప్రముఖుల హాజరు : భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 8 మధ్యాహ్నం ఒంటి గంటకు సదస్సు లాంఛనంగా ప్రారంభం కానుంది. దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తరలిరానున్నారు. రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు మొత్తం 27 ప్రత్యేక ప్యానెల్ చర్చలు జరుగుతాయి.ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీసెమీ కండక్టర్లు, విద్య ,వైద్యం, పర్యాటకం, సిక్యా ఎంటర్టైన్మెంట్, తాజ్ హెూటల్స్ తదితరులు వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు చర్చల్లో పాల్గొంటారు. పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా వంటి క్రీడా ప్రముఖులు ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పాల్గొంటారు. రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమా చోప్రా వంటి సినీ ప్రముఖులు క్రియేటివ్ సెంచరీ, సాఫ్ట్ పవన్ అండ్ ఎంటర్టైన్మెంట్ చర్చలో పాల్గొంటారు.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు వేదికగా ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తుంది. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ఈ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అన్ని రంగాల్లో భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు, టెక్నాలజీ భాగస్వా మ్యాలు, నూతన ఆవిష్కరణల దిశగా సమగ్ర ప్రణాళి కలను పొందుపరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు సమ్మిట్? నిర్వహణ ఏర్పాట్లతో పాటు సదస్సుకు తరలివచ్చే ప్రతినిధులను సమన్వయం చేస్తున్నారు. దావోస్‌లో ఏటా జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌ను తలపించేలా అంతర్జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్య మంత్రి సదస్సు ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు.

# గాంధీ, నెహ్రూలపై బీజేపీ విష ప్రచారం జగ్గారెడ్డి ఫైర్



**హైదరాబాద్, డిసెంబరు6 :** మహాత్మాగాంధీ, జవాహర్ లాల్ నెహ్రూ టార్గెట్‌గా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విష ప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ పక్కకు పెట్టి ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు.జనాల్లోకి బ్యాంక్ సేవలను ఇందిరా గాంధీ తీసుకు వచ్చారని ప్రస్తావించారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.(శనివారం)గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు జగ్గారెడ్డి.శాంతియుత పోరాటం చేశారు.'గాంధీ కుటుంబం ఎప్పుడు కుట్ర రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వతంత్ర తేవడం కోసమే గాంధీ కుటుంబం పని చేసింది. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని గాంధీ కుటుంబం శాంతి యుత పోరాటం చేసి స్వతంత్రం తెచ్చారు. స్వతంత్రం తీసుకు వచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే గాంధీ కుటుంబం మీద విమర్శలు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని కావాలని స్వతంత్ర పోరాటం చేయలేదు. నెహ్రూ ప్రధానిగా ఉండాలని జనాలు కోరుకున్నారు. నెహ్రూ ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారు' అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ కుటుంబంపై చెడు ప్రచారం.'లౌకిక వాదాన్ని నెహ్రూ విశ్వసించేవారు. నెహ్రూ త్యాగాలను మరిపించడానికి వారిపై బీజేపీ నేతలు చేడు ప్రచారం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కుటుంబంపై కావాలని బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రధానిగా నెహ్రూ దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారు. అప్పుడు ప్రజలు ఏక తీర్మానంతో నెహ్రూను ప్రధానిగా ఉండాలని చెప్పారు. ఇప్పుడు రెండు పర్యాయాలు ఓటింగ్ మిషన్‌లు తమంతట తాము ఓటు వేసుకున్నాయని... అందుకే బీజేపీ అధికారంలోకి వస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో దేశంలో నెహ్రూ హయాంలో ఆకలి చావులు లేకుండా చేశారు. తాగు, సాగు నీరు ప్రజలకు అందించడం కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులను నెహ్రూ నిర్మించారు' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# ఇండిగో సంక్షోభంపై స్పందించిన కేటీఆర్



**హైదరాబాద్ :** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గత ఐదు రోజుల నుంచి ఎయిర్‌పోర్టులు అన్ని రైల్వే స్టేషన్లు, బస్టాండ్ల కంటే అధ్వాన్నంగా మారిపోయాయని విమర్శించారు. కొంత మంది చేతుల్లోనే శక్తి కేంద్రీకృతమైతే జరిగే దుష్పరిణామాలకు ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు.ఇండిగో విమానాలను ఆపేయడంతో ఎయిర్‌పోర్టుల్లో వేలాది మంది తన్నుకునే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఇండిగో ఎందుకు బంద్ పెట్టిందో కారణాన్ని ఆయన వివరించారు. శ్రమ దోపిడీ చేయవద్దని.. పైలట్లు వారానికి ఇంత సమయం మాత్రమే విమానాలు నడపాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఏడాది కింద ఒక రూల్ తీసుకొచ్చిందని తెలిపారు. కానీ దేశంలోని విమానయాన శాఖ మొత్తం ఇండిగో, ఎయిరిండియా చేతుల్లోనే ఉందని.. దీంతో ఏడాది కింద కేంద్ర ప్రభుత్వం రూల్ తీసుకొచ్చినప్పటికీ వాళ్లు మారలేదని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం కూడా ఏర్పాటు చేసుకోలేదని చెప్పారు. దీనివల్ల ఒక్కరోజే ఇండిగో సంస్థ వెయ్యి విమానాలు రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. ఆ దెబ్బతో ఎయిర్‌పోర్టులు అన్ని అధ్వాన్నంగా తయారయ్యాయని చెప్పారు. ఎయిర్‌పోర్టులు బస్టాండ్లలా మారిపోయాయని విమర్శించారు.విమానయాన శాఖ మొత్తం ఇద్దరి చేతుల్లోనే ఉండటంతో కేంద్ర ప్రభుత్వమే తగ్గాల్సి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూల్ తీసుకొచ్చినప్పటికీ.. ఇండిగో సంస్థ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని తెలిపారు. తప్పు చేశానని ఒప్పుకోలేదని.. అయినప్పటికీ వారికి ఫైన్ వేసే దమ్ము లేదని అన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వమే తగ్గి గతంలో ఇచ్చిన రూల్‌ను వెనక్కి తీసుకుందని.. విమానయాన కంపెనీలకు కొంత సమయం ఇచ్చిందని పేర్కొన్నారు. కొంతమంది చేతుల్లోనే శక్తి ఉంటే జరిగే దుష్పరిణామాలకు ఇదొక గొప్ప ఉదాహరణ అని తెలిపారు. పోర్టులు, సీపోర్టులు ఇలా అన్ని ఒకరి చేతిలోనే ఉంటే.. ఒకరు మునిగినప్పుడు అందరూ మునగాల్సి వస్తుందని చెప్పారు.

# తెలంగాణలో కొత్త రైల్వే స్టేషన్



**సిద్దిపేట :** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్తను అందించింది. మనోహరాబాద్– కొత్తపల్లి నూతన బ్రాడ్ గేజ్ లైన్ పూర్తయితే.. కొమురవెల్లి మల్లన్న సన్నిధికి త్వరలో రైలు సేవలు అందుబాటులోకి వస్తాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కొత్త రైలు మార్గం ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలకు, మలన్న భక్తులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తాయని చెప్పారు.సికింద్రాబాద్– సిద్దిపేట సెక్షన్‌ను జీఎం సంజయ్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా.. మనోహరాబాద్–కొత్తపల్లి మార్గంలో నిర్మిస్తున్న కొమురవెల్లి నూతన రైల్వే స్టేషన్ భవనం పనులను ఆయన సమీక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించే లక్ష్యంతో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టును నిర్ణీత లక్ష్యంలోగా పూర్తి చేయడానికి ముఖ్యంగా కొమురవెల్లి స్టేషన్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.కొమురవెల్లి దేవస్థానానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా మాత్రమే ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. రైలు సేవలు అందుబాటులోకి వస్తే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, సులభంగా కొమురవెల్లి చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచి ఈ ప్రాంతానికి రోడ్డు మార్గంలో పట్టే సమయం గణనీయంగా తగ్గుతుంది. రైల్వే స్టేషన్ ఏర్పాటుతో కొమురవెల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యాటక రంగం, స్థానిక వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రైల్వే అధికారులు వల్లడించారు.ఇక ఈ సందర్భంగా ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాల ను క్షుణ్ణంగా జీఎం సంజయ్ సమీక్షించారు. సిద్దిపేట రైల్వే స్టేషన్‌ను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. స్టేషన్ మాస్టర్ కార్యాలయం, సర్క్యులేటింగ్ ప్రాంతం, రిలే గది వంటి కీలక విభాగాలను పరిశీలించారు. అంతేకాకుండా, సిద్దిపేట– సిరిసిల్ల మధ్య జరుగుతున్న కొత్త రైల్వే లైన్ పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ విస్తృత తనిఖీలో జోన్, డివిజన్‌కు చెందిన సీనియర్ రైల్వే అధికారులు కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు, పనుల నాణ్యత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని జీఎం వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కొత్త రైలు మార్గాలు తెలంగాణలోని అంతర్గత ప్రాంతాల కనెక్టివిటీని బలోపేతం చేసి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడతాయన్నారు.

# ఆ జిల్లాకు వరాల జల్లు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు



**నల్గొండ జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ.. స్వయం సహాయక మహిళా సంఘాలకు భారీ ఆర్థిక చేయూతను అందించింది. నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన 'ప్రజా పాలన %--% ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.11.33 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళా సంఘాలకు స్వయంగా అందజేశారు. ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి.. ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే సరికొత్త మాడల్‌ను త్వరలో ప్రకటించబ ోతున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెలలో జరగబోయే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' గురించి వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును.. అలాగే భవిష్యత్తులో తెలంగాణను అభివ ృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వరి ఉత్పత్తి, శాంతిభద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా ఉన్న తెలంగాణను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ఉదాటించారు. తెలంగాణలో నిరుపేదలకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో సన్నబియ్యం ఇవ్వడం లేదని తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని.. గిరిజన ప్రాంతాల్లో అదనంగా 25 వేల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. దేవరకొండకు నర్సింగ్ కాలేజీని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్ల పాటు పడావు పడిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని భరోసా ఇచ్చారు.

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభ శంషాబాద్‌లో 69 విమానాలు రద్దు



**హైదరాబాద్:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగోలో సంక్షోభం కొనసాగుతున్నది. వరుసగా ఐదో రోజూ పెద్ద సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయ్యాయి. శంషాబాద్‌కు రావాల్సిన 26 విమానాలు, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 43 విమానాలు క్యాన్సల్ అయ్యాయి. విమానాలు ఎప్పుడు నడుస్తాయో సరైన సమాచారం లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఇక విశాఖపట్నం విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 9 విమానాలు రద్దయ్యాయి. ఇందులో చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన ఉన్నాయి. కాగా, సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు మరో 5 నుంచి 10 రోజులు పట్టే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.దేశవ్యాప్తంగా శనివారం 400కు పైగా ఇండిగో విమాన సర్వీసులు క్యాన్సల్ అయినట్లు సంస్థ వెల్లడించింది. ముంబైలో 109, ఢిల్లీలో 106, బెంగళూరులో 120, పుణెలో 42, చెన్నైలో 29, లక్నోలో 7, తిరువనంతపురంలో 6, అహ్మదాబాద్‌లో 19 చొప్పున విమానాలు రద్దయ్యాయి.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



**తొగుట, డిసెంబర్ 06 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావు పేట, లింగంపేట పెద్ద మా మాసాన్ పల్లి, కాన్గల్‌తోపాటు పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందరరేగా సీఐ షేక్ లతీఫ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించడానికే గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రజలు నిరరేయంగా పోలింగ్‌లో పాల్గొనాలని తెలిపారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడరాదని ప్రజలను హెచ్చరించడమైనది. ఎవరైన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత మండల తహసీల్దార్, పోలీస్ వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఎలాంటి ఫిర్యాదులు, అనుమానాలు ఉన్నా తక్షణమే నంబర్ 8712667343కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అల్లర్లు స ృష్టించాలని చూసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రవి కాంతారావు, ఏఎస్ఐ రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, కానిస్టేబుల్ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ కోర్టులో వసతుల కల్పనకు చర్యలు




**కోదాడ, డిసెంబర్ 06 :** కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద తెలిపారు. శనివారం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.రాధాక ృష? చౌహాన్‌తో కలిసి కోదాడ కోర్టు భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అదేవిధంగా ప్రస్తుత కోర్టు హాల్స్, నూతన కోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కోదాడ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారుల కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. ఇరుకైన గదుల్లో కోర్టుల నిర్వహణ చాలా ఇబ్బందులతో కూడుకుని ఉందన్నారు.అందుకోసం నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, తక్కువ సమయంలో బిల్డింగ్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అప్పటివరకు చిన్నచిన్న రిపేర్లు చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. భవన నిర్మాణం కోసం జిల్లా కోర్టు వైపు నుండి ఒక కమిటీ వేసి పనుల పర్యవేక్షణ చూస్తామన్నారు. పి.పి లకు ఒక రూమ్, కక్షిదారులు నిలబడేందుకు, నీడ కోసం ఒక షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కోదాడకు జిల్లా అదనపు న్యాయస్థానం ఇవ్వాలని, మోతె మండలంను కోదాడ కోర్టుల పరిధిలో కలపాలని, నాలుగు కోర్టులకు సరిపడా స్టాఫ్‌ను కేటాయించాలని బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కమ్మారెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు



**నాగర్ కర్నూల్ :** జిల్లాలోని తెల్కపల్లి మండలం కమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు) సర్పంచ్ అభ్యర్థి చీర్ల సుధాకర్ తిరుపతమ్మ , శ్రీను,శివ, శ్రీశైలం, రాములు, ఉదయ్, నవీన్, శ్రీశైలం తదితరులు బీఆర్ఎస్ ( ) లో చేరారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్‌కు స్వఛరేదంగా రాజీనామా చేశామని పేర్కొన్నారు. గ్రామాభివ ృద్ధి జరుగలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పల్లెల అభివ ృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాక్షి యాజమాన్యంపై కేసు నమోదు




**కర్నూలు జిల్లా, డిసెంబర్ 06:** నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సాక్షి ఎడిటర్, యాజమాన్యంపై కేసు నమోదైంది. జిల్లా పరిధిలోని ఏ, బీ, సీ క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయడం మంత్రి టీజీ భరత్ నిర్ణయమా? లేక ప్రభుత్వ నిర్ణయమా? అంటూ నవంబర్ 8న సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమవడంపై ఫిర్యాదు చేశారు.సాక్షి దినపత్రికలో పేర్కొన్న ఈ వ్యాఖ్యలు.. మంత్రి టీజీ భరత్ పరువుకు భంగం కలిగించేలా ఉండటం సహా ప్రజలు, ఉద్యోగులను రెచ్చగొట్టేలా ఉన్నాయని గణేశ్ సింగ్ అనే న్యాయవాది రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పత్రికా యాజమాన్యంతో పాటు సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ నాగరాజు యాదవ్ తెలిపారు.

## సమయస్ఫూర్తితో తల్లికి పునర్జన్మను ఇచ్చిన బాలుడు



**పశ్చిమ గోదావరి జిల్లా :** ఐదో తరగతి బాలుడు తన తల్లికి పునర్జన్మను ప్రసాదించాడు. కరెంటు షాక్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తల్లిని సమయస్ఫూర్తితో కాపాడాడు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం జొన్నలగరువు గ్రామానికి చెందిన నక్క దీక్షిత్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. దీక్షిత్ తల్లి నక్క శ్యామల ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చింది. శుక్రవారం ఉదయం ఇంట్లో మోటర్ వేసి వాకిలి శుభ్రం చేసింది. అనంతరం తడి చేతులతోనే మోటర్‌ను ఆపేందుకు వెళ్లగా కరెంట్‌షాక్‌కు గురైంది. అదే సమయంలో స్కూల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్‌కు వస్తానన్న తల్లి ఇంకా రాకపోవడంతో ఆమెను తీసుకెళ్లేందుకు దీక్షిత్ ఇంటికి వచ్చాడు. అప్పటికే కరెంట్ షాక్‌తో శ్యామల కొట్టుమిట్టాడుతూ కనిపించింది. అయితే అది చూసి భయపడిపోయి దీక్షిత్ అందర్నీ పిలిచే ప్రయత్నం చేయలేదు. ఇరుగుపొరుగు వారు వచ్చి కాపాడేంత సమయం లేదని గ్రహించి, సమయస్ఫూర్తితో వ్యవహరించాడు. వెంటనే మోటర్ స్విచ్‌ను చాకచక్యంగా ఆపేశాడు. అనంతరం తల్లికి తగిలిన కరెంటు వైర్‌ను తొలగించాడు.ఆ తర్వాత చుట్టుపక్కల వాళ్లకు విషయం చెప్పడంతో వారు వచ్చి శ్యామలకు సపర్యలు చేశారు. అనంతరం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తల్లితో కలిసి స్కూల్‌లో పేరెంట్స్ మీటింగ్‌కు దీక్షిత్ హాజరయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, ఉపాధ్యాయులు దీక్షిత్ సమయస్ఫూర్తిని మెచ్చుకున్నారు. దీక్షిత్ చాకచక్యంగా వ్యవహరించి తల్లికి పునర్జన్మ ఇచ్చాడని ప్రశంసించారు.

## తిరుమల బర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం



**తిరుమల :** ఆపద మొక్కులవాడు వేంకటేశ్వరస్వామికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ కు చెందిన ఏబీఆర్ కేఫ్ అండ్ బేకర్స్ సంస్థ ప్రతినిధులు బాబురావు అనుముల, శశాంక్ అనుముల అనే ఇద్దరు భక్తులు శనివారం తిరుమల ( ) బర్డ్ ట్రస్ట్ ( ) కు రూ.10 లక్షల విరాళం అందించారు. ఈ మేరకు దాతలు హైదరాబాద్ లోని టీటీడీ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ బీఆర్ నాయుడుకు చెక్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు,తదితరులు పాల్గొన్నారు.టీటీడీకి ఒక రోజు ఆదాయం రూ. 3.68 కోట్లుతిరుమలలో శ్రీవారి హుండీకి శుక్రవారం రూ. 3.68 కోట్లు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 67,336 మంది భక్తులు దర్శించుకోగా 25,063 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందన్నారు.

## నాపై దుష్ప్రచారం చేస్తున్నారు
## పరకామణి చోరీ నిందితుడు రవికుమార్



**తిరుమల, డిసెంబరు6 :** టీటీడీ పరకామణి చోరీ కేసుపై నిందితుడు రవికుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పెద్ద జీయ్యర్ మఠంలో గుమస్తాగా పని చేస్తూనే.. పలు వ్యాపారాలు చేశానని ప్రస్తావించారు. రెండేళ్ల క్రిత్తం పరకామణిలో చోరికి పాల్పడ్డానని తెలిపారు. పరకామణిలో చోరీ చేయడాన్ని మహాపాపంగా భావించి.. తాను, తన కుటుంబం తమ ఆస్థిలో 90 శాతం వేంకటేశ్వరస్వామివారికి రాసి ఇచ్చామని వివరించారు. తాను ఎవరి ఒత్తిడిలకు తల్లొగలేదని చెప్పుకొచ్చారు. తిరుమల వేదికగా మీడియాతో మాట్లాడారు రవికుమార్.తన ఆస్థిని, డబ్బులను కానీ తాను ఎవరికీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తనను కొంతమంది బ్లాక్‌మెయిల్ చేశారని.. వారిపై కేసు కూడా పెట్టానని ప్రస్తావించారు. తాను కొన్ని శస్త్ర చికిత్సలు చేయించు కున్నానని.. కొంతమంది తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. న్యాయస్థానం ఆదేశిస్తే.. ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అయిన తాను సిద్ధమని చెప్పుకొచ్చారు. తాను, తన కుటుంబం తీవ్ర క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమపై తప్పుడు ప్రచారం చేయొద్దని రవికుమార్ పేర్కొన్నారు.

## టెర్రరిస్టులను కాల్చి పడేయాలి: ఉండవల్లి



**రాజమహేంద్రవరం, డిసెంబరు 6 :** కోనసీమ కొబ్బరికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల వ్యాఖ్యానించారు. అయితే, పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని పవన్ వ్యాఖ్యానించడం సరికాదని హితవు పలికారు. ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదని అన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి అవుతాడని తాను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. (శనివారం) రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు ఉండవల్లి అరుణ్ కుమార్.ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకువస్తున్న సీఎం చంద్రబాబు తన వ్యాపారాలను ఎందుకు హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం లేదని ప్రశ్నించారు ఉండవల్లి. చంద్రబాబు హెరిటేజ్ సంస్థ కార్యాలయాన్ని, జగన్ భారతి సిమెంట్స్‌ను తెలంగాణ నుంచి ఏపీకి తీసుకురావాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబులది రాజకీయ స్నేహం మాత్రమేనని.. వారి మనస్సులు ఎప్పుడూ కలవవని విమర్శించారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ వర్ధంతి అని తెలిపారు. ప్రభుత్వానికి అపరిమిత హక్కులు కల్పించి ప్రజలు మౌనంగా ఉన్నప్పుడు దేశానికి పతనం మొదలవుతోందని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. ఏపీలో అధికార, ప్రతిపక్షాలు మోదీకి అనుకూలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పాంచజన్యం పుస్తకం చదివిన తర్వాత ఆర్ఎస్ఎస్‌లో నుంచి తాను బయటకు వచ్చానని స్పష్టం చేశారు. హిందూమతంపై 1964లో ఒక జడ్జిమెంట్ ఇచ్చారని ప్రస్తావించారు. హిందుత్వం అనేది మతం కాదని.. సనాతన ధర్మమని వివరించారు. బీజేపీ నేతలు రాజకీయం కోసం హిందూ మతాన్ని వాడుకుంటున్నారని విమర్శలు చేశారు. నార్త్ తరహాలో ఏపీలో బీజేపీ ఎప్పుడూ బలపడదని పేర్కొన్నారు. భారత్‌లో అమాయకుల జోలికి వచ్చే పాకిస్థాన్ టెర్రరిస్టులను కాల్చి పడేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ హెచ్చరించారు.

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి




**అల్లూరి జిల్లా:** గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెంచే విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. అందులో భాగంగా అల్లూరి జిల్లా అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పలు సూచనలు చేశారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేలా అధికారులు పనిచేయాలని.. వారి ఆదాయ మార్గాలు పెంచాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీతో పాటుగా.. వాటికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎకో టూరిజం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం వంటి కీలకమైన అంశాల ద్వారా గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని.. గిరిజనుల శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ప్రస్తుతం అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని.. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. గిరిజనులలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలు చేపట్టాలని.. గిరిజనుల ఆదాయం పెంచడంతో పాటుగా వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలని స్పష్టం చేశారు.వంద రోజుల్లో సమస్య పరిష్కరిస్తా.. ఉప్పాడవాసులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీమరోవైపు ఏజెన్సీ ప్రాంతం ఉద్యానవన పంటలకు అనువైనదని.. దీనిని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానిం చాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ పంటలతో పాటు గా ఇక్కడి వాతావరణానికి అనువైన పంటలను కూడా పండించేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోఎకో టూరిజం ప్రోత్సహించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు సూచిం చారు. సహజమైన ప్రకృతి సంపదకు నష్టం అవకాశాలపై దృష్టి సారి ంచాలని సూచించారు.వీటితో పాటుగా సినిమాలు, సీరియల్స్, ఓటీటీలో వచ్చే వివిధ రకాల కంటెంట్లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూటింగ్ చేసుకు నేలా ప్రోత్సహించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు సూచిం చారు. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు గిరిజన యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతా ఓల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపు నకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.. నెలవారీ రిపోర్టులతో ముందుకెళ్దామని పవన్ కళ్యాణ్ అన్నారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

## ఎస్వీ అకడమిక్ కన్సల్టెంట్ల నోటిఫికేషన్ నియామకాలపై స్టే విధించిన ధర్మాసనం




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూ ర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుం టున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించిం ది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాస నం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.

## అమరావతికి మరో 16 వేల ఎకరాలు ఆలోచనారాహిత్యం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అమరావతికి మరో 16 వేల ఎకరాలు భూ సేకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం అసంబద్ధంగా ఉందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆరోపించారు. శనివారం విజయవాడలో అమరావతి రెండో విడత భూ సమీకరణపై నిర్వహించిన రౌండ్ టేబుల్(సమావేశంలో పలు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు .ఇప్పటికే రైతుల వద్ద సేకరించిన 34 వేల ఎకరాల భూములపై ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మీనవేషాలు వేస్తున్న ప్రభుత్వం మరో 16 వేల ఎకరాల సేకరణ వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రైతులు ప్రభుత్వాన్ని నమ్మి భూములు ఇచ్చినప్పటికీ వారి ప్రయోజనాలను కాపాడే బాధ్యతను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.అమరావతి నిర్మాణం కోసం సింగపూర్ తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌లో అనేక లోపాలున్నాయని విమర్శించారు. మూడు ఏళ్లలో మౌలిక సదుపాయాలు అందిస్తామని అగ్రిమెంట్ చేసినా అమలు కాలేదని దుయ్యబట్టారు. అమరావతి రైతుల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని ఆగ్రహం చేశారు.అమరావతిలో రెండు లక్షల జనాభా కూడా లేకపోయినా వెయ్యి ఎకరాల్లో ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్ నిర్మిస్తామని చెప్పి భూములు సేకరిస్తుండడం విచారకరమని పేర్కొన్నారు. రెండో విడత భష్త సమీకరణపై ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ స్టేట్ వ్యాపారం కోసమే రెండో విడత భూ సేకరణ అని ఆరోపించారు.

## భారీగా గంజాయి స్వాధీనం 30 మందికి పైగా అరెస్ట్



**మదనపల్లె, డిసెంబరు 5:** ఒకప్పుడు గంజాయి సరఫరా, వినియోగం రెండూ పరిమితంగా, అందులోనూ రహస్యంగా ఉండేది. ఇటీవల విచ్చలవిడి అయిపోయింది. దీని మత్తులో యువత.. సహచరులు, స్నేహితులతో మాటల సందర్భంలో దాడులు, దౌర్జన్యాలకు కూడా దిగుతోంది. ఈ నేపథ్యంలో మత్తు మహమ్మారి నియంత్రణ, నిర్మూలనను కూటమి ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. దీంతో వైసీపీ పాలనలో బీజం పడిన గంజాయి సరఫరా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు నిఘా పెంచారు. ఇందులో భాగంగా ఇటీవల మదనపల్లె ఏరియాలో దాడులు నిర్వహించి, సుమారు వంద మందిని పట్టుకోవడంతో చర్చనీయాంశమైంది. విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచే కాకుండా సరిహద్దు ప్రాంతమైన ఒరిస్సా నుంచి గంజాయి దిగుమతి అవుతోంది. తిరుపతి కేంద్రంగా మదనపల్లెకు సరఫరా చేస్తుండగా, ఇక్కడి నుంచి తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు ఏరియాలకు ఈ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో కొందరు యువత, పనులు లేకుండా ఖాళీగా ఉంటున్న ఆకతాయిలను గంజాయి సరఫరాలోకి దిగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.రైలు, పార్శిల్, ఇతర రవాణా వాహనాల్లో అందుకుంటున్న వ్యాపారులు, తాము ఎంపిక చేసుకున్న ఏజెంట్ల ద్వారా మిగిలిన ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిసిం ది. కొన్ని చోట్ల చిల్లర దుకాణాల్లో కూడా సిగరెట్లు, బీడీ చుట్టల్లో నింపి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని సైదాపేట, బెంగళూరు బస్టాండు, దక్నీపేట, ఇందిరానగర్, దేవళం వీధి, మోతీనగర్ పాటు నీరుగట్టువారిపల్లె, రామారావు కాలనీ, చీకల గుట్ట, శివాజీనగర్, బాలాజీనగర్, బసినికొండ, కొత్తయిండ్లు, బుగ్గకాలువ, ఈశ్వరమ్మ కాలనీ ఏరియాలు గంజాయి బ్యాచ్‌కు అడ్డాగా మారాయి.అలాగే పట్టణ శివారు ప్రాంతాలైన కోళ్లలు, వైఎస్ఆర్ నగర్, అమ్మచెరువు మిట్ట, చంద్రా కాలనీ, బి.కె.పల్లె, రామాచార్లపల్లె, నక్కలదిన్నె, మదనపల్లె బైపాస్ రోడ్డు ఏరియాలలో గంజాయి బ్యాచ్ హల్చల్ చేస్తోంది. పోలీసులకు పట్టుబడిన వారిచ్చిన సమాచారం మేరకు.. సైదాపేటలో దాడులు చేస్తే, అక్కడ పట్టుబడిన కొందరు అనుమానితులపై దాడులకు తెగబడ్డారు. ఇది స్థానికంగా సంచలనం సృష్టించింది. అలాగే ఓ వ్యక్తి ఇటీవల బెంగళూరు నుంచి వచ్చి అర్ధరాత్రి బస్సు దిగి నడుచుకుంటూ ఇంటికెళ్తుండగా అటుగా వెళ్తున్న గంజాయి బ్యాచ్ లిఫ్ట్ పేరుతో బయటకు తీసుకెళ్లి దాడి చేశారు.పాటు కురబ లకోట మండలం అంగళ్లు, ముదివేడు, బి.కొత్తకోట, ములకల చెరువు, వాల్మీకిపురం, కలకడ, చిన్నమండెం, పీలేరు, పుంగ నూరు ఏరియాలలోని వ్యాపారులు అక్కడక్కడా ఏర్పాటు చేసుకున్న ఏజెంట్ల ద్వారా వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించా రు. ఇందులో భాగంగానే ఊరికొక్కరిని అదుపులోకి తీసుకోవడం, కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు.

# రాజ్యాంగం ప్రమాదంలో ఉంది రక్షించే బాధ్యతను అంతా తీసుకోవాలి

**న్యూ ఢిల్లీ :** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 70వ మహాపరినిర్వాణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికి ఇప్పటికీ మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని తెలిపారు.ప్రతి పౌరుడి బాధ్యత! "అంబేద్కర్ జీ ఒక మహానుభావుడు. ఆయన చూపించిన మార్గమే ఈ దేశాన్ని ముందుకు నడిపిస్తోంది. మనకు రాజ్యాంగం ఇచ్చిన గొప్ప నేత. అందుకే ఆయనను స్మరించు కోవడం మాత్రమే కాదు. ఆయన సిద్ధాంతాలు, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత" అని రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలో రాజ్యాంగం నిరంతరం ప్రమాదంలోనే ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. "రాజ్యాంగం ప్రమాదంలో ఉంది. దాన్ని మనమందరం కాపాడాలి. పౌరులు కూడా తమ హక్కులను రక్షించే బాధ్యత తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. ఆ తర్వాత ఎక్స్?లో కూడా అదే సందేశాన్ని పునరుద్ఘాటించారు. "బాబా సాహెబ్ అంబేద్కర్‌కు వినమ్ర నివాళులు. సమానత్వం, న్యాయం, మానవ గౌరవం అనే ఆయన శాశ్వత విలువలు. రాజ్యాంగ రక్షణలో నా సంకల్పాన్ని మరింత బలపరుస్తున్నాయి. మరింత సమానమైన, కరుణతో కూడిన భారతదేశం కోసం ఆయనే ప్రేరణ" అని ఆయన పేర్కొన్నారు.పార్లమెంట్ ప్రాంగణంలో!ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ మంత్రిత్వ శాఖ తరఫున డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్



డిసెంబర్ 6న పార్లమెంట్ హౌస్ క్యాంపస్‌లోని ప్రేరణ స్థలంలో మహాపరినిర్వాణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ప్రారంభంలో పరిమితులకు లోబడి జరిగే ఆ కార్యక్రమాన్ని, కాలక్రమేణా ప్రజలకు కూడా తెరవటం ద్వారా బాబాసాహెబ్ విగ్రహం వద్దకు వచ్చి పౌరులు స్వేచ్ఛగా నివాళులు అర్పిస్తున్నారు.మొత్తం కార్యక్రమం జరుగుతున్నం తసేపు శాంతియుత, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పేందుకు 25 మంది బౌద్ధ భిక్షువుల బౌద్ధ గీతాలాపన విశేష ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం విజయమంతవ్వడం కోసం డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రజలు తెచ్చుకున్న వస్తువులను భద్రపరిచేందుకు ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటు ంది.అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారానికి కేంద్రం 1992 మార్చి 24న స్థాపించిన డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ , దేశవ్యాప్తంగా అంబేద్కర్ ఆలోచనల ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పని చేసే స్వతంత్ర సంస్థ. ఇది సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తూ, అంబేద్కర్ చెప్పిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, హక్కుల రక్షణ వంటి భావాలను ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్ర మాలు అమలు చేస్తోంది. అంబేద్కర్ జీవితానికి, సేవలకు సంబంధించిన పరిశోధనలను ప్రోత్సహించడం, ఆయన రచనలు దేశంలోని వివిధ భాషల్లోకి అనువదించి ప్రచారం చేయడం లాంటివి కూడా ఆ సంస్థ చేసే ముఖ్య పనుల్లో ఒకటి.దేశ వ్యాప్తంగా నివాళుల వెల్లువబా బాసాహెబ్ మహాపరినిర్వాణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, సాధారణ పౌరులు నివాళులు అర్పించారు. ప్రత్యేకంగా మహారాష్ట్రలోని దాదర్ చైత్యభూమిలో లక్షలాది ప్రజలు తరలివచ్చి నివాళులు అర్పించడంతో ఆ ప్రాంతంలో ప్రతి ఏడాదిలాగే రద్దీ కనిపించింది.

# మళ్లీ అమ్మపాలన రావాలి



**చెన్నై:** దివంగత మాజీముఖ్యమంత్రి జయలలిత 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె స్నేహితురాలు వీకే.శశికళ, మాజీముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం (ఓపీఎస్), అమ్మా మక్కల్ మున్నెట్ర కళగం (ఏఎంఎంకే)ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ సహా వారి మద్దతుదారులు శుక్రవారం పెద్దసంఖ్యలో జయలలిత సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశికళ మీడియాతో మాట్లాడుతూ. చీలికలైన అన్నాడీంకే మళ్లీ ఏకమై అమ్మ ప్రభుత్వం ఏర్పాటు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల గెలుపే లక్ష్యంగా అమ్మ అభిమానులు పనిచేయాలని ఆమె సూచించారు.సినీ రాజకీయ రంగాల్లో చక్రం తిప్పిన ఎంజీఆర్, జయలలితలు నిర్ణయాలు తీసుకునే సమయంలో తొందరపడరని, ఆలోచించి వారు తీసుకున్న నిర్ణయాల వల్ల అన్నివర్గాల ప్రజలు లబ్ధిపొందారని తెలిపారు. ఈ నాలుగున్నరేళ్ల డీఎంకే ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. వర్షాకాలంలో జనజీవనం స్తంభించకుండా రోడ్లు, డ్రైనేజీల మరమ్మతుల కోసం సుమారు రూ.6,148కోట్లు ఖర్చుచేసినట్లు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని, అయితే గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి రాజధాని నగరంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలు నీట మునిగాయని, దీన్నిబట్టి సీఎం స్టాలిన్ పాలన ఏపాటిదో ఇప్పటికే ప్రజలు అర్థం చేసుకున్నా రన్నారు. తాజాగా తిరుప్పరంకుండ్రం ఆలయ వ్యవహారాన్ని అధికార డీఎంకే రాజకీయంగా మార్చిందని శశికళ వ్యాఖ్యానించారు.సీఎం అభ్యర్థిగా ఈపీఎస్ ఉండే కూటమికి దూరం: టీటీవీ దినకరన్‌అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) సీఎం అభ్యర్థిగా ఉండే కూటమికి తాను దూరంగా ఉంటానని అమ్మా మక్కల్ మున్నెట్ర కళగం (ఏఎంఎంకే) ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ పేర్కొన్నారు. జయ సమాధి వద్ద నివాళులర్పించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, అన్నాడీఎంకేను కోట్లాది మంది కార్యకర్తలు నడిపిస్తున్నారని, ఈపీఎస్?ను నేతగా ఎవరూ చూడడంలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల పొత్తుపై వచ్చే జనవరిలో నిర్ణయం తీసుకోనున్నట్లు దినకరన్ తెలిపారు.

# బంగాల్‌లో టెన్షన్ టెన్షన్ బాబ్రీ మసీద్ లాంటి నిర్మాణానికి శంకుస్థాపనకు సన్నాహాలు

**బంగాల్:** బంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీఎంసీ బహిష్కృత ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ డిసెంబరు 6న (శనివారం) బాబ్రీ వంటి మసీదు నిర్మాణానికి శంకుస్థాపనకు సిద్ధమవ్వడమే అందుకు ప్రధాన కారణం. ఇది మతపరంగా సున్నితమైన అంశం కావడంతో పోలీసులు, కేంద్ర బలగాలు అప్రమత్తమయ్యాయి. ముర్షిదాబాద్‌లో హైఅలర్ట్ ప్రకటించాయి. అసలేంటీ వివాదండిసెంబర్ 6 అయోధ్యలో బాబ్రీ మసీదును కూల్చివేసిన తేదీ. ఆ మసీదు కూల్చేసి నేటికి 33ఏళ్లు అవుతోంది. అదే తేదీన ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉండే ముర్షిదాబాద్ జిల్లాలో మసీదు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ ప్రకటించడం ఉద్రిక్తతల్ని పెంచింది. మసీదు నిర్మాణం తమ మతపరమైన హక్కు, స్థానికుల డిమాండ్ అని కబీర్ అన్నారు. బెల్డంగాలో బాబ్రీ మసీదు కూల్చివేసిన తేదీ నాడే (డిసెంబర్ 6) అటువంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది హాజరవుతారని స్పష్టం చేశారు. దీంతో ముర్షిదాబాద్ సహా బంగాల్ వ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో జాతీయ రహదారి 12కి ఇరువైపులా ఆర్ఏఎఫ్, జిల్లా పోలీసులు, కేంద్ర దళాలు మోహరించాయి. ఆ ప్రాంతంలో హై సెక్యూరిటీ ఉంది.హైకోర్టు కీలక వ్యాఖ్యలుమత ఘర్షణలు జరిగే అవకాశం ఉండడంతో మసీదు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలువరించాలంటూ దాఖలైన పిల్ పై కలకత్తా హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. అయితే టీఎంసీ బహిష్కృత ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ తలపెట్టిన బాబ్రీ తరహా మసీదు విషయంలో తాము



కలగజేసుకోబోమని స్పష్టం చేసింది. శాంతి భద్రతలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు పోలీసులు శుక్రవారం రాత్రి కబీర్ బృందంతో మాట్లాడటానికి ప్రయత్నించారు. అలాగే ఆర్ఏఎఫ్ బృందాలు శుక్రవారం రెజీనగర్ కు చేరుకున్నాయి. బెల్డంగా, రాణినగర్, %చీఎ%-12కి వెళ్లే అన్ని రహదారులను కవర్ చేసే విధంగా పోలీసులు, కేంద్ర బలగాలు పహారా కాస్తున్నాయి. మరోవైపు, బంగాల్ పౌరులకు కీలక విజ్ఞప్తి చేశారు ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద్ బోస్. రెచ్చగొట్టే ప్రకటనలు, పుకార్లకు దూరంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎక్కడా ఎటువంటి గందరగోళం జరగకుండా చూడాలని పోలీసులను కోరారు.టీఎంసీ నుంచి సస్పెండ్‌అయితే, ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యే హుమయూన్ బాబర్ బాబ్రీ మసీదు అంశాన్ని తీసుకురావడం టీఎంసీని ఇబ్బందుల్లో పడింది. దీంతో అతడిని ఇటీవలే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ క్రమంలో టీఎంసీ నుంచి సస్పెండ్ అయిన హుమయూన్ డిసెంబరు ఆఖర్లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రెండు రోజుల క్రితం ప్రకటించారు. అలాగే కొత్త పార్టీ పెడతానని వెల్లడించారు.హుమయూన్ కబీర్ వేదిక, ఆహార ఏర్పాట్లను హుమయూన్ కబీర్ స్వయంగా పర్యవేక్షించారు. జాతీయ రహదారి-12 వెలుపల వరి పొలాల్లో భారీ వేదికను నిర్మించారు. 400 మంది అతిథులకు సీటింగ్ ఏర్పాటు చేశారు. సౌదీ అరేబియా నుంచి మత ప్రభోదకులు కోల్ కతా విమానాశ్రయం నుంచి ప్రత్యేక కాన్వాయ్ లో వస్తారని నిర్వాహకులు తెలిపారు. దాదాపు 3,000 మంది వాలంటీర్లు పనుల్లో నిమగ్నమయ్యారు. ముర్షిదాబాద్ కు చెందిన ఏడు క్యాటరింగ్ ఏజెన్సీలు షాహీ బిర్యానీని తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరోవైపు, ఆహార ఖర్చులే దాదాపు రూ.30 లక్షలకు పైగా ఉంటాయని హుమయూన్ సన్నిహితుడు ఒకరు తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం బడ్జెట్ రూ. 70 లక్షలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు ఖురాన్ పారాయణం, మధ్యాహ్నం శంకుస్థాపన వేడుక, మధ్యాహ్నం 2 గంటలకు భోజనాలు అవుతాయని వెల్లడించారు.టీఎంసీ మరో కార్యక్రమానికి ప్లాన్‌అయితే శనివారం రాష్ట్రవ్యాప్తంగా సంహతి దివస్ (ఐక్యతా దినోత్సవం) ను జరపాలని అధికార టీఎంసీ సిద్ధమైంది. ఈ కార్యక్రమం ద్వారా మత సామరస్య సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ర్యాలీలకు ప్లాన్ చేసింది. అన్ని స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవును కూడా ప్రకటించింది. అయితే బాబ్రీ మసీదు తరహా నిర్మాణం శంకుస్థాపన కూడా హుమయూన్ బాబర్ శనివారమే నిర్వహించనుండడం గమనార్హం.

# ఆ ఒక్క జిల్లాలోనే 15 లక్షల ఓట్ల తొలగింపు



**చెన్నై:** చెన్నై జిల్లాలో సుమారు 15 లక్షల ఓట్లు తొలగించనున్నట్లు సమాచారం. చెన్నై జిల్లా పరిధిలోని 16 శాసనసభ నియోజకవర్గాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పనులు గత నెల 4వ తేదీన ప్రారంభించారు. 3,718 మంది పోలింగ్ స్టేషన్ అధికారులను నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జి, పర్యవేక్షణ అధికారులుగా నియమించారు. ఈ క్రమంలో, లెక్కింపు ఫారాలు పొందే అంశంపై గురువారం స్థానిక రిప్పన్ భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీఎంకే, ఎండీఎంకే, బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం సహా 12 గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ... చెన్నై() జిల్లాలోని 40.04 లక్షల ఓటర్లలో 39.59 మందికి లెక్కింపు ఫారాలు అందజేశామన్నారు. వారిలో 22.79 లక్షల మంది నుంచి ఫారాలు పొందామని తెలిపారు. వారిలో 2.23 లక్షల మంది రెండు ఓట్లు కలిగి ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాగే, 1.49 లక్షల మంది మృతిచెందిన జాబితాలో ఉన్నారని తెలిపారు. 8.39 లక్షల మంది శాశ్వతంగా వేరే నియోజకవర్గానికి మారారని, 36,979 మంది స్పందించలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ఈ గణాంకాల ప్రకారం 25.99 శాతం మంది ఫారాలు అందించలేదని తెలుస్తుందని, ఈ కారణంగా 10.40ల లక్షల నుంచి 15 లక్షల మందిని ఓటర్ల జాబితాల నుంచి తొలగించే అవకాశముందని అధికారులు తెలిపారు.

# స్వాతంత్య్రం వచ్చి ఇన్ని ఏళ్లు గడిచినా అదే పదమా బీజేపీ ఎంపీ ఫైర్



**ఢిల్లీ :** బ్రిటీష్ వలసపాలకులు ప్రవేశపెట్టిన లార్డ్ పదం ఇప్పటికీ భారత్‌లో ఉనికిలో ఉండటంపై బీజేపీ ఎంపీ సుజిత్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్కూలు పుస్తకాలు, ఎన్‌సీఈఆర్‌టీ ప్రచురణలు మొదలు ప్రభుత్వ దస్త్రాలు, అధికారిక వెబ్‌సైట్‌లల్లో కూడా ఇంకా ఈ పదం కనిపిస్తుండటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి దశాబ్దాలు గడిచిపోయినా ఇంకా బ్రిటన్ వైస్రాయ్‌లు, గవర్నర్‌ల పేర్ల ముందు లార్డ్ పదం కొనసాగుతుండటంపై మండిపడ్డారు. వీటిని తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్లమెంటులో జీరో అవర్ సందర్భంగా ఈ విషయాన్ని ఆయన లేవనెత్తారు .లార్డ్ పదాన్ని కొనసాగించడం వలసవాద అన్నారు. సాంస్కృతిక శాఖ, పీఐబీ, పురావస్తు శాఖ వెబ్‌సైట్స్, బిహార్ రాజ్‌భవన్ (లోక్ భవన్) కూడా ఈ వలసపాలన బిరుదు కనిపిస్తోందని అన్నారు.'బ్రిటీష్ పాలనలో వలసపాలకులు తమ విస్తరణవాద, ఆధిపత్య భావజాలానికి చిహ్నంగా ఈ బిరుదును తమకు తామే ఇచ్చుకున్నారు. తమని తాము భగవంతుడితో సమానమని గర్వపడ్డారు. కానీ దేశ ప్రజలపై దారుణాలకు ఒడిగట్టారు. ఇలాంటప్పుడు లార్డ్ పదాన్ని ఇంకా కొనసాగించడం సబబు కాదు. మరోవైపు, స్వాతంత్ర్య సమరయోధులకు మాత్రం ఇలాంటి గౌరవపదాలు ఏమీ లేవు. అతిపెద్ద అతిపురాతన ప్రజాస్వామిక దేశమైన భారత్‌లో ఇంకా ఈ పదాలను ఉంచడం వలసపాలన భావజాలాన్ని కొనసాగించడమే' అని అన్నారు. ఢిల్లీ లోని రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ప్రధాని మోదీ మార్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ ప్రసంగించినట్టు భారత జీవనంలో ప్రతి పార్శ్వంలో చొచ్చుకుపోయిన బానిస మనస్తత్వాన్ని వదుల్చుకోవాలని అన్నారు.

# ఐదోరోజూ 'ఇండిగో' సేవలకు అంతరాయం 400 విమానాలు రద్దు సుప్రీంకోర్టుకు సంక్షోభం

**న్యూ ఢిల్లీ :** దేశీయ అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో విమాన సేవలకు వరుసగా ఐదోరోజూ అంతరాయం కలిగింది. శనివారం వందలాది ఇండిగో విమానాలు రద్దయినట్లు ఆ సంస్థ ప్రకటించింది. మరోవైపు ఇండిగో సంక్షోభం సుప్రీంకోర్టుకు చేరింది.శనివారం 400కు పైగా విమానాలు రద్దు అయ్యాయి. అందులో ముంబయి విమానాశ్రయంలో 109 , దిల్లీలో 106 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం కారణంగా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. కోల్?కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులు క్యూ లైన్లలో బారులు తీరారు. ఇండిగో సేవల అంతరాయం నేపథ్యంలో కొందరు ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఎయిర్




లైన్స్‌లో గమ్యస్థానాలకు వెళ్తున్నారు.గత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రైల్వే శాఖ కూడా రంగంలోకి దిగింది. సాధ్యమైనంత త్వరగా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేందుకు 37 రైళ్లకు 116 బోగీలను జోడించింది. మరోవైపు సర్వీసుల పునరుద్ధరణ జరుగుతోందని దిల్లీ ఎయిర్‌పోర్టు ప్రకటన విడుదల చేసింది. అయితే కొన్ని సరీసులపై ప్రభావం కొనసాగుతోందని వెల్లడించింది.ఇదిలా ఉండగా ఇండిగో సంక్షోభం సుప్రీంకోర్టుకు చేరింది. ఇండిగో విమాన సర్వీసుల రద్దుపై సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై తక్షణమే విచారణ జరపాలని పిటిషనర్ కోరారు. స్టేటస్ రిపోర్ట్ సమర్పించేలా పౌరవిమానయాన మంత్రిత్వశాఖ, డీజీసీఏను ఆదేశించాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను సుప్రీం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మంటల్లో చిక్కుకున్న కారు పోలీస్ ఆఫీసర్ సజీవ దహనం



**కర్ణాటక :** కర్ణాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ కారు.. డివైడర్‌ను ఢీకొట్టి మంటల్లో చిక్కుకున్న ఘటనలో అందులోని పోలీస్ అధికారి సజీవ దహనమయ్యారు. ధార్వాడ్ జిల్లాలోని అన్నిగేరి శివారులో ఈ ఘటన జరిగింది.ప్రమాదం జరిగిందిలా..కన్నడ రాష్ట్రంలోని హావేరి లోకాయుక్త కార్యాలయంలో పనిచేస్తున్న పి.సలీమత్ అనే పోలీస్ ఇన్‌స్పెక్టర్. శుక్రవారం రాత్రి గడగ్ నుంచి హుబ్బళికి హ్యుందాయ్ ఐ20 కారులో ఆయన నివాసానికి బయల్దేరారు. ఇంతలో ఆయన ప్రయాణిస్తున్న వాహనం అన్నిగేరి సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. సమీపంలోని ప్రయాణికులు అప్రమత్తమై.. సలీమత్‌ను రక్షించేందుకు యత్నించారు. అయితే.. తేరుకునేలోపే అందులో ఉన్న పోలీస్ ఆఫీసర్ సజీవ దహనమయ్యారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అనంతరం.. కాలిపోయిన సలీమత్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునే దిశగా విశ్లేషిస్తున్నారు.

# భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ ఆర్మీని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విమర్శించారు. భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణమని అన్నారు. పాక్ ఆర్మీ భారత్‌పై సైద్ధాంతిక శత్రుత్వానికి పాల్పడుతోందన్నారు. 'ఉగ్రవాదం, ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం వంటివి చూసినప్పుడు వారు ఇండియాపట్ల శత్రుత్వ విధానాన్ని అనుసరించడం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇదంతా చేస్తున్నదెవరు? ఆర్మీనే' అని జైశంకర్ చెప్పారు. అయితే పాక్ నుంచి ఎలాంటి సవాళ్లు ఎదురైనా దానిని ఎలా ఎదుర్కోవాలనేది న్యూఢిల్లీ చూసుకుంటుందని చెప్పారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ గురించి మాట్లాడుతూ, టెర్రరిస్టుల్లో మంచి



టెర్రరిస్టులు, చెడు టెర్రరిస్టులు ఉండనట్టే మంచి మిలటరీ నాయకులు, చెడ్డ మిలటరీ నాయకులు అని ఉండరని అన్నారు.ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ.. భారత్ నిర్దిష్ట నియమాలు, నిబంధల కింద ఆపరేషన్ చేపట్టిందనన్నారు. ఎలాంటి చర్య తీసుకున్నా దేశానికి, దేశ ప్రజలకు, మీడియాకు, సివిల్ సొసైటీకి జవాబుదారీగా నిలిచిందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌పై విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది ప్రాంతాల్లో 24 క్షిపణి దాడులు జరిపింది. 70మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. మరో 60 మంది ఉగ్రవాదులు గాయపడ్డారు. దీంతో పాకిస్థాన్ ఎల్ఓసీ వెంబడి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

# శతక్కొట్టిన జైస్వాల్ సఫారీలను చిత్తుగా ఓడించి సిరీస్ పట్టేసిన టీమిండియా




టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించి 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది. వైజాగ్ గడ్డపై ఓపెనర్ యశస్వీ జైస్వాల్(116 నాటౌట్) అజేయ శతకంతో కదంతొక్కగా.. రోహిత్ శర్మ(75), విరాట్ కోహ్లీ(65 నాటౌట్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ప్రత్యర్థి నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో టాపార్డర్ దంచేయడంతో టీమిండియా 9 వికెట్లతో సఫారీలను మట్టికరిపించింది.ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా స్వదేశంలో తొలి వన్డే సిరీస్ పట్టేసింది. టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో క్లీన్‌స్వీప్ అయిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తడాఖా చూపించింది. సిరీస్ ఫలితాన్ని నిర?యించే వైజాగ్ వన్డేలో అత్యుత్తమ ఆటతో సఫారీలకు చెక్ పెట్టింది రాహుల్ సేన. ఈ ఫార్మాట్లో శతకంతో మెరిసిన యశస్వీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికవ్వగా.. రెండు సెంచరీలు, ఒక ఫిఫ్టీ బాదిన కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ తర్వాత తొలిసారి టాస్ గెలిచిన భారత్.. బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని 270కే కట్టడి చేసింది. అనంతరం ఛేదనలో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(116 నాటౌట్), రోహిత్ శర్మ(75) పవర్ ప్లేలో వికెట్ పడకుండా ఆడారు. యశస్వీ కాస్త ఆచితూచి ఆడగా.. రోహిత్ తనదైన పుల్‌షాట్లతో రెచ్చిపోయాడు. ఈ ద్వయం.. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు దిశగా నడిపింది. అయితే.. 61వ హాఫ్ సెంచరీ తర్వాత శతకానికి చేరువైన హిట్‌మ్యాన్‌ను మహరాజ్ వెనక్కి పంపాడు. దాంతో.. తొలి వికెట్ పార్ట్‌నర్‌షిప్ 155 పరుగులకు తెరపడింది.కోహ్లీ విధ్వంసం.పవర్ ప్లే తర్వాత దంచేసిన రోహిత్ ఔటయ్యేసరికి భారత్ స్కోర్.. 155. అప్పటికి మ్యాచ్ టీమిండియా చేతుల్లోనే ఉంది. అనంతరం క్రీజులోకి వచ్చిన శతకాల వీరుడు విరాట్ కోహ్లీ(65 నాటౌట్) తనదైన స్టయిల్లో చెలరేగాడు. యాన్సెన్ ఓవర్లో బౌండరీతో తన విధ్వంసానికి తెరతీసిన విరాట్.. బాష్‌కు చుక్కలు చూపిస్తూ 34 ఓవర్లో 4, 6 బాదాడు. కాసేపటికే సింగిల్‌తో యశస్వీ వన్డేల్లో తొలి సెంచరీ సంబురాలు చేసుకున్నాడు. ఆ తర్వాత గేర్ మార్చిన కోహ్లీ ఫోర్లతో హోరెత్తించాడు. పవర్ ప్లేలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన బార్ట్‌మన్‌ను టార్గెట్ చేసిన రన్ మెషీన్ అతడి ఓవర్లో బౌండరీతో 76వ అర్ధ శతకం సాధించాడు. ఆ తర్వాత బంతిని సిక్సర్‌గా మలిచిన అతడు.. ఎంగిడి వేసిన 40 వ ఓవర్లో మూడు ఫోర్లతో మ్యాచ్‌ను ముగించాడు. విరాట్, యశస్వీ అజేయంగా నిలవగా 9 వికెట్లతో సఫారీలను ఓడించిన టీమిండియా.. 2-1తో సిరీస్‌ను సొంతం చేసుకుంది.ప్రసిధ్, కుల్దీప్ షోరాయ్‌పూర్ వన్డేలో తేలిపోయిన భారత బౌలర్లు వైజాగ్‌లో చెలరేగారు. సిరీస్ విజేతను నిర?యించే ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా హిట్టర్ల జోరుకు కళ్లెం వేశారు. ప్రసిధ్ కృష?(4-66) టాపార్డర్‌ను దెబ్బకొట్టగా.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(4-41) మిడిలార్డర్‌ను పడగొట్టి సఫారీలకు షాకిచ్చాడు. ఒకే ఓవర్లో డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(29), మార్కో యాన్సెన్(17)లను ఔట్ చేసి భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు కుల్దీప్. ఓపెనర్ క్వింటన్ డికాక్(106) సెంచరీతో కదంతొక్కగా.. కెప్టెన్ తెంబా బవుమా(48) రాణించగా ప్రొటీస్ టీమ్ 270కి ఆలౌటయ్యింది.

# దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడేందుకు గిల్‌కు గ్రీన్ సిగ్నల్




దక్షిణాఫ్రికాతో జరుగనున్న టీ20 సిరీస్‌లో టీమిండియా టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అందుబాటులో ఉండనున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో మెడ గాయం కారణంగా టెస్ట్‌లతో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రీహాబిలిటేషన్‌లో కెప్టెన్ తాజాగా పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. గిల్ అన్ని ఫార్మాట్లలో ఆడేందుకు పూర్తిగా సిద్ధమయ్యాడని వైద్యులు ప్రకటించారు. గిల్ పోటీ క్రికెట్‌లోకి తిరిగి వచ్చేందుకు అవసరమైన అన్ని ఫిట్‌నెస్, ప్రమాణాలను పూర్తి చేసినట్లు తెలిపారు.అతను కోలుకునే ప్రక్రియను వైద్యులు నిశితంగా పరిశీలించారు. ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని నివేదించారు. శుభ్‌మన్ గిల్‌ను అధికారికంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి విడుదల చేయనున్నారు. డిసెంబర్ 9 నుంచి దక్షిణాఫ్రికాతో జరుగనున్న ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే టీ20 సిరీస్‌కు అందుబాటులో ఉంటాడని సెలక్షన్ సమయంలో బీసీసీఐ స్పష్టం చేసింది. తాజాగా ఫిట్‌నెస్ సాధించడంతో ఇక టీ20 సిరీస్‌లో కనిపించనున్నాడు.గిల్ దక్షిణాఫ్రికాతో జరిగిన కోల్‌కతా టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో గాయం కారణంగా రిటైర్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. రెండి టెస్టుతో పాటు వన్డే సిరీస్‌కు సైతం దూరమయ్యాడు. ఈ వారం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం భారత్, దక్షిణాఫ్రికా జట్లు మూడు వన్డేల సిరీస్‌లో తలపడుతున్నాయి. రాంచీలో భారత్, రాయ్‌పూర్ వన్డేలో విజయం సాధించి ఈ సిరీస్‌లో 1-1తో సమానంగా ఉన్నాయి. శనివారం విశాఖపట్నం వేదికగా మూడో వన్డే జరుగున్నది. ఈ నిర్ణయాత్మక మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను కైవలం చేసుకోవాలని రెండు జట్లు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 9 నుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానున్నది. తొలి మ్యాచ్ కటక్‌లో, డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో రెండో మ్యాచ్.. మిగతా మూడు మ్యాచులు 14న ధర్మశాల, 17న లక్నో, 19న అహ్మదాబాద్‌లో రెండు జట్లు తలపడనున్నాయి.

# ఆ విషయంలో కేఎల్ రాహుల్‌కు ఓ క్లారిటీ ఉంది




భారత్-సౌతాఫ్రికా జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ కొనసాగుతుంది. ఇప్పటికే రెండు వన్డే మ్యాచ్‌లు ఆడేసిన ఈ టీమ్‌లు.. చెరో మ్యాచ్ గెలిచి సమంగా ఉన్న విషయం తెలిసిందే. రాంచీలో జరిగిన తొలి వన్డేలో 17 పరుగుల తేడాతో టీమిండియా గెలిస్తే.. రాయ్‌పూర్ రెండో వన్డేలో సౌతాఫ్రికా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ రెండు మ్యాచుల్లోనూ కేఎల్ రాహుల్ హాఫ్ సెంచరీలతో మెరిశాడు. మొదటి మ్యాచ్‌లో(60), రెండో మ్యాచ్‌లో(66లి) పరుగులు చేశాడు. రాహుల్ నిలకడ ప్రదర్శనపై సౌతాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్‌మాట్లాడాడు.'కెప్టెన్ కేఎల్ రాహుల్.. అద్భుత ప్రదర్శనలు చేస్తున్నాడు. రాహుల్‌కు ఎప్పుడు ఎలా ఆడాలో బాగా తెలుసు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగితే.. కచ్చితంగా సెంచరీలు సాధించగలడు. కానీ ప్రస్తుతం అతడు ఆడుతున్న స్థానాల్లో జట్టు కోసం ఎలాంటి పాత్ర పోషించాలో అతడికి బాగా తెలుసు. రెండు వన్డేల్లోనూ అతడు హాఫ్ సెంచరీలు సాధించాడు. ఎప్పుడు తగ్గాలో.. ఎప్పుడు వేగంగా ఆడాలనే విషయంపై కేఎల్ రాహుల్‌కు ఓ క్లారిటీ ఉంది' అని డేల్ స్టెయిన్ ప్రశంసించాడు.వన్డేల్లో ప్రదర్శన.కేఎల్ రాహుల్ ఇప్పటి వరకు వన్డేల్లో 83 ఇన్నింగ్స్ ఆడి 3,218 పరుగుల చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, 20 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతడు చివరిసారిగా వన్డే వరల్డ్ కప్ 2023లో నెదర్లాండ్స్ మీద సెంచరీ చేశాడు. ప్రస్తుతం కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయాల కారణంగా వన్డే జట్టుకు దూరమయ్యారు. దీంతో కేఎల్ రాహుల్ ఇప్పుడు ఈ సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. కాగా మూడో వన్డే విశాఖ వేదికగా శనివారం జరగనుంది. ఈ మ్యాచ్ గెలిచి టీమిండియా సిరీస్‌ను పట్టేస్తుందా? లేదా? అనే దానిపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# జీరో అకౌంట్ ఉన్నవారికి శుభవార్త చెప్పిన ఆర్‌బీఐ




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్() కలిగి ఉన్నవారికి తీపికబురు అందించింది. ఇకపై ఈ అకౌంట్ల నుంచి చేసే డిజిటల్ లావాదేవీలపై లిటిట్ ఎత్తేసింది. ఇక నెలవారీగా ఎంతైనా నగదు డిపాజిట్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించింది. అంటే ఇకపై డిపాజిట్లపై ఎలాంటి పరిమితులు ఉండవు. దీంతో పాటు డిపాజిట్ ఫీజును కూడా ఎత్తివేస్తూ ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. ఈ అకౌంట్ ఉన్నవారికి నెలకు నాలుగుసార్లు ఫ్రీగా ఏటీఎం విత్ డ్రా సేవలు ఉపయోగించుకునే అవకాశంతో పాటు వార్షిక ఫీజు లేకుండా డెబిట్ కార్డు అందించాలని సూచించింది.ఉచిత సేవలుఇక ఏడాదికి 25 చెక్ లివ్స్, ఫ్రీగా పాస్‌బుక్, స్టేట్‌మెంట్స్ పొందే అవకాశాన్ని ఆర్‌బీఐ కల్పించింది. అలాగే ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించింది. ఇక డిజిటల్ చెల్లింపులకు ఎలాంటి జరిమానా విధించకుండా రూల్స్ తీసుకొచ్చింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఇప్పటికే ఉన్న కస్టమర్లతో పాటు కొత్తగా అకౌంట్ తీసుకునేవారికి కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయిన స్పష్టం చేసింది. ఇక సాధారణ సేవింగ్స్ అకౌంట్స్ ఉన్నవారు కూడా దానిని అకౌంట్‌గా మార్చుకోవచ్చని తెలిపింది. అక్టోబర్ 1,2025న తెచ్చిన నిబంధనలు, ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయల ఆధారంగా రూల్స్ మార్చినట్లు పేర్కొంది. డిజిటల్ ట్రాన్సక్షన్ల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్న కారణంగా జీరో అకౌంట్స్ ఉన్నవారికి ఫ్రీగా సాధారణ సర్వీసులు అందించాలనే ఉద్దేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది.బలవంతం చేయకూడదుఏటీఎం కార్డులు, చెక్ బుక్‌లు, డిజిటల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ సేవలను ఉపయోగించుకునేలా కస్టమర్లను బ్యాంకులు బలవంతం చేయకూడదని ఆర్‌బీఐ తెలిపింది. అభ్యర్థన మేరకు మాత్రమే వారికి అందించాలంది. ఎటువంటి వివక్షత లేకుండా కనీస బ్యాలెన్స్ షరతు విధించకుండా పారదర్శకంగా అకౌంట్లను నిర్వహించాలని సూచించింది. సాధారణ సేవింగ్స్ అకౌంట్‌ను జీరో అకౌంట్‌గా మార్చుకునే అవకాశం ఇవ్వాలని, ఏడు రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయలని తెలిపింది. చాలా బ్యాంకులు జోరో బ్యాలెన్స్ సేవింగ్స్ అకౌంట్లను జారీ చేస్తున్న విషయం తెలిసిందే.

# హోమ్ లోన్ తీసుకున్నవారికి శుభవార్త



బ్యాంక్ ఆఫ్ బరోడా తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. ఆర్బీఐ రెపో రేటు తగ్గించడంతో దాని ఆధారంగా కస్టమర్లకు లోన్లపై వడ్డీని తగ్గించింది. రిటైల్ లోన్ లెండింగ్ రేట్ ప్రస్తుతం 8.15 శాతం వద్ద ఉండగా.. దానిని 25 బేసిస్ పాయింట్లకు తగ్గించింది. దీంతో రేటు 7.90 శాతానికి చేరుకుంది. డిసెంబర్ 6 నుంచి ఈ కొత్త వడ్డీ రేట్లను అమల్లోకి తీసుకొస్తున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రకటించింది. దీని వల్ల బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి లోన్లు పొందినవారికి ఈఎంఐ భారీగా తగ్గనుంది.తగ్గనున్న హోమ్ లోన్ ఈఎంఐహోమ్ లోన్లను ఎక్కువగా ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్-బేస్డ్ లెండింగ్ రేట్( ఆధారంగా తీసుకుంటారు. హోమ్ లోన్ లేదా ఇతర లోన్లకు వడ్డీ రేటును నిర్ణయించే బెంచ్ మార్క్ ఇది. ఆర్బీఐ రేపో రేటుతో ఇది ముడిపడి ఉంటుంది. ఇప్పుడు ఆర్‌బీఐ రెపో రేటును 5.5 శాతం నుంచి 5.25 శాతానికి సవరించడంతో బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను తగ్గించింది. హోమ్ లోన్లు అన్నీ %జుదీూ=%కు లింక్ అయ్యి ఉంటాయి. దీని వల్ల హోమ్ లోన్ తీసుకున్నవారికి ఈఎంఐ తగ్గనుంది. ఇండియాలో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంతంటి కల ఎక్కువగా ఉంటుంది. దీంతో బ్యాంకుల నుంచి హోమ్ లోన్ తీసుకుని సొంతింటి కలను సాకారం చేసుకుంటారు. ఇప్పుడు వీరికి ఊరట లభించనుంది. రెండు ఆప్షన్లువడ్డీ రేటు తగ్గించినప్పుడు బ్యాంకులు రెండు ఆప్షన్లు ఇస్తాయి. నెలవారీ ఈఎంఐ తగ్గించడమా లేదా లోన్ టెన్యూర్ తగ్గించడమా అనే ఆప్షన్లు ఆఫర్ చేస్తాయి. మీరు ఈఎంఐ తగ్గించుకుంటే నెలవారీ మీరు చెల్లించాల్సి ఆదా అవుతుంది. అదే టెన్యూర్ తగ్గించుకుంటే మొత్తంలో భారీగా తగ్గుతుంది. లోన్ టెన్యూర్ తగ్గించుకోవడమే మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు.కొత్తగా లోన్లు తీసుకున్నవారికి లాభమేఇక కొత్తగా హోమ్ లోన్ తీసుకోవాలనుకన్నవారికి కూడా దీని వల్ల లాభమే. ఎందుకంటే వడ్డీ రేట్లు తగ్గింపుతో తక్కువ వడ్డీకి మీకు హోమ్ లోన్ లభిస్తుంది. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా తగ్గించగా.. మిగతా బ్యాంకుల నుంచి కూడా త్వరలో వడ్డీ రేట్ల తగ్గింపుపై ప్రకటన రానుంది.

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు



బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి.. ఇటీవల కాలంలో ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి.. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చోటుచేసుకుంటాయి.. ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతాయి.. తాజాగా.. గోల్డ్ ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. శనివారం (డిసెంబర్ 6 2025) ఉదయం 6 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 10 మేర పెరిగి.. రూ.1,29,940 గా ఉంది.22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.10 మేర పెరిగి.. 1,19,110 గా ఉంది.వెండి కిలో ధర రూ.100 మేర తగ్గి.. 1,86,900 లుగా ఉంది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,29,940 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,110 ఉంది. వెండి కిలో ధర రూ.1,95,900 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,29,940, 22 క్యారెట్ల ధర రూ.1,19,110 ఉంది. కిలో వెండి ధర రూ.1,95,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,260 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,86,900 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,29,940, 22 క్యారెట్ల ధర రూ.1,19,110 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,86,900 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090.. 22 క్యారెట్ల ధర రూ.1,19,990 ఉంది. వెండి కిలో ధర రూ.1,95,900 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,29,940, 22 క్యారెట్లు రూ.1,19,110 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,86,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# ఫస్ట్ సినిమా షూటింగ్ దశలోనే ఉంది



సినిమా ఇండస్ట్రీలోకి చాలా మంది కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ బ్యూటీస్ చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. ఇక ప్రేక్షకులు కూడా కొత్త అందాలను కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు.సినిమా ఇండస్ట్రీలోకి చాలా మంది కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ బ్యూటీస్ చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. ఇక ప్రేక్షకులు కూడా కొత్త అందాలను కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. అలాగే సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు కూడా తమ పిల్లలను హీరోయిన్స్ గా పరిచయం చేస్తున్నారు.సినిమా ఇండస్ట్రీలోకి చాలా మంది కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ బ్యూటీస్ చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. ఇక ప్రేక్షకులు కూడా కొత్త అందాలను కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. అలాగే సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు కూడా తమ పిల్లలను హీరోయిన్స్ గా పరిచయం చేస్తున్నారు.ఇప్పటికే చాలా మంది నటవారసులు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. అలాగే ఇప్పుడు మరో ముద్దుగుమ్మ కూడా అడుగు పెట్టనుంది. ఆమె అందాలకు ఇప్పటికే కుర్రకారు ఫిదా అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? తన అందచందాలతో ఇప్పటికే విపరీతమైన ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది.ఇప్పటికే చాలా మంది నటవారసులు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. అలాగే ఇప్పుడు మరో ముద్దుగుమ్మ కూడా అడుగు పెట్టనుంది. ఆమె అందాలకు ఇప్పటికే కుర్రకారు ఫిదా అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? తన అందచందాలతో ఇప్పటికే విపరీతమైన ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది.నటవారసులు ఎంతమంది ఇండస్ట్రీకి వచ్చినా కూడా అందరూ సక్సెస్ అవ్వరు.. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు చాలా మంది. ఇక ఇప్పుడు ఓ ముద్దుగుమ్మ కూడా ఇండస్ట్రీకి హీరోయిన్ గా అడుగుపెడుతుంది.నటవారసులు ఎంతమంది ఇండస్ట్రీకి వచ్చినా కూడా అందరూ సక్సెస్ అవ్వరు.. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు చాలా మంది. ఇక ఇప్పుడు ఓ ముద్దుగుమ్మ కూడా ఇండస్ట్రీకి హీరోయిన్ గా అడుగుపెడుతుంది.ఆమె మరెవరో కాదు సీనియర్ నటి సురేఖ వాణి కూతురు సుప్రిత. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సినిమాలోకి రాకముందే ఈ చిన్నది సోషల్ మీడియాను షేక్ చేసింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సుప్రిత. రెగ్యులర్ సోషల్ మీడియాలో వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంది. తల్లితో కలిసి పలు వీడియోలను షేర్ చేసింది ఈ భామ.ఆమె మరెవరో కాదు సీనియర్ నటి సురేఖ వాణి కూతురు సుప్రిత. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సినిమాలోకి రాకముందే ఈ చిన్నది సోషల్ మీడియాను షేక్ చేసింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సుప్రిత. రెగ్యులర్ సోషల్ మీడియాలో వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంది. తల్లితో కలిసి పలు వీడియోలను షేర్ చేసింది ఈ భామ.అలాగే ఈ ముద్దుగుమ్మ తన అందాలతో ప్రేక్షకులను కవ్విస్తుంది. సుప్రిత ఫోటోలకు, వీడియోలను సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. కాగా సుప్రిత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. ఇప్పటికే బిగ్ బాస్ ఫెమ్ అమరదీప్ తో కలిసి ఓ సినిమా చేయనుంది. ఇటీవలే ఈ సినిమా పూజా కార్యక్రమాలు కూడా జరిగాయి. ఇక ఈ బ్యూటీ లేటెస్ట్ హాట్ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.అలాగే ఈ ముద్దుగుమ్మ తన అందాలతో ప్రేక్షకులను కవ్విస్తుంది. సుప్రిత ఫోటోలకు, వీడియోలను సోషల్ క్రేజ్ ఉంది. కాగా సుప్రిత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. ఇప్పటికే బిగ్ బాస్ ఫెమ్ అమరదీప్ తో కలిసి ఓ సినిమా చేయనుంది. ఇటీవలే ఈ సినిమా పూజా కార్యక్రమాలు కూడా జరిగాయి. ఇక ఈ బ్యూటీ లేటెస్ట్ హాట్ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

# ఇన్‌స్టాగ్రామ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన జేడీ చక్రవర్తి



హీరోగా, విలన్ గా, సహాయక నటుడిగా, డైరెక్టర్ గా.. టాలీవుడ్ లో తనకంటూ ఓ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు జేడీ చక్రవర్తి. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ సినిమాలతో బాగా ఫేమస్ అయ్యారు జేడీ. శివ, ప్రేమ ఖైదీ, మనీ, మనీ మనీ, గులాబి, దెయ్యం, బొంబాయి ప్రియుడు, సత్య తదితర సినిమాలతో జేడీ చక్రవర్తి బాగా ఫేమస్ అయ్యాడు. డైరెక్టర్ గానూ కొన్ని సినిమాలు తీసిన జేడీ ఆ మధ్యన దయా అనే ఓ వెబ్ సిరీస్ తోనూ మెప్పించాడు. సినిమాల సంగతి పక్కన పెడితే.. జేడీ చక్రవర్తి సింపుల్ గా ఉంటాడు. బయట ఎక్కువగా కనిపించడు. తన సినిమా ఈవెంట్స్ లోనూ అదీ అవసరమైతే మాత్రమే కనిపిస్తాడు. ఇక చాలా మంది నమ్మలేని నిజం ఏమిటంటే.. ఈ స్టార్ నటుడికి ఇప్పటివరకు సోషల్ మీడియా ఖాతాలు లేవట. ?మీరు అవునన్నా.. కాదన్నా ఇది నమ్మి తీరాల్సిందే. లేటెస్ట్ గానే ఇన్‌స్టాగ్రామ్ లోకి ఎంట్రీ ఇచ్చాడు జేడీ ఈ విషయాన్ని ఆయన టీమ్ అధికారికంగా ప్రకటించింది. జేడీ మ్యాక్స్ మోడ్ పేరుతో ఈ సోషల్ మీడియా అకౌంట్‌ను ఓపెన్ చేశారు. ఇందులో జేడీకి సంబంధించిన ఓ వీడియోను కూడా చేశారు' నేను దేవున్ని నమ్మను.. నువ్వు విన్నది కరెక్టే.. నేను దేవుళ్లను నమ్ముతాను.. అందరి దేవుళ్లను నమ్ముతాను.. జై ఆంజనేయ.. కాదు.. కాదు.. జై శ్రీ హనుమాన్.. నేను వచ్చేస్తున్నా' అంటూ తనదైన శైలిలో జేడీ చక్రవర్తి మాట్లాడారు. ఈ వీడియోను ఇన్ స్టాలో షేర్ చేసిన జేడీ.. 'ఒపీనియన్ కి ఫ్రీడమ్ ఉంది.. కానీ డివోషన్ కు బౌండరీ ఉంది.. మీ జేడీ' అని క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట బాగా వైరల్ అవుతోంది. 'వెల్కమ్ సార్' అంటూ నెటిజన్లు జేడీకి స్వాగతం చెబుతున్నారు.

అట్టపెట్టెలో కాలిపోయిన శవాలు.. ఓటీటీలో ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్కాగా జేడీ చక్రవర్తి విలన్ గా నటించిన శివ సినిమా ఇటీవలే మళ్లీ థియేటర్లలోకి వచ్చింది. రామ్ గోపాల్ వర్మ, నాగార్జున కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా రీ రిలీజ్ లోనూ భారీ వసూళ్లు రాబట్టింది. ఇక జేడీ చక్రవర్తి చివరిగా దయా అనే ఓ వెబ్ సిరీస్ లో నటించాడు. దీని తర్వాత మరే సినిమాను , సిరీస్ ను గాను అనౌన్స్ చేయలేదీ స్టార్ యాక్టర్. అయితే ఇప్పుడు సోషల్ మీడియా ఖాతాలను ఓపెన్ చేసి అభిమానులకు టచ్ లోకి వచ్చిన జేడీ తన సినిమా అప్డేట్స్ ఏమైనా ఇస్తాడో చూడాలి.

# హనీమూన్‌లో కొత్త దంపతులు రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య



టాలీవుడ్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఇటీవల హరిణ్య రెడ్డి అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ కొత్త దంపతులు హనీమూన్ కోసం విదేశాలకు వెళ్లారు. అక్కడ భార్యతో కలిసి దిగిన పలు ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నాడు రాహుల్ సిప్లిగంజ్. ఆస్కార్ విన్నర్, టాలీవుడ్ ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పెళ్లి పీటలెక్కిన సంగతి తెలిసిందే. నవంబర్ 27న తన ప్రేయసి హరిణ్య మెడలో మూడుముళ్లు వేశాడీ ట్యాలెంటెడ్ సింగర్ఆస్కార్ విన్నర్, టాలీవుడ్ ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పెళ్లి పీటలెక్కిన సంగతి తెలిసిందే. నవంబర్ 27న తన ప్రేయసి హరిణ్య మెడలో మూడుముళ్లు వేశాడీ ట్యాలెంటెడ్ సింగర్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన వీరి వివాహానికి సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా రాహుల్ వెడ్డింగ్ రిసెప్షన్ కు హాజరయ్యారుహైదరాబాద్‌లో ఘనంగా జరిగిన వీరి వివాహానికి సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా రాహుల్ వెడ్డింగ్ రిసెప్షన్ కు హాజరయ్యారు పెళ్లి వేడుకల తర్వాత కొది రోజులు విశ్రాంతి తీసుకున్న రాహుల్ సిప్లిగంజ్– హరిణ్య రెడ్డి ఆ వెంటనే హనీమూన్ కు వెళ్లిపోయారుపెళ్లి వేడుకల తర్వాత కొద్ది రోజులు విశ్రాంతి తీసుకున్న రాహుల్ సిప్లిగంజ్– హరిణ్య రెడ్డి ఆ వెంటనే హనీమూన్ కు వెళ్లిపోయారు చాలా మంది లాగే ఈ కొత్త దంపతులు కూడా మాల్దీవ్స్ ను తమ హనీమూన్ డెస్టినేషన్ గా ఎంచుకున్నారు.చాలా మంది లాగే ఈ కొత్త దంపతులు కూడా మాల్దీవ్స్ ను తమ హనీమూన్ డెస్టినేషన్ గా ఎంచుకున్నారు. ప్రస్తుతం మాల్దీవ్స్ లోని బీచ్‌లు, ప్రకృతి అందాలన మనసారా ఆస్వాదిస్తున్నారు రాహుల్ సిప్లిగంజ్ దంపతులు. తమ వెకేషన్ కు సంబంధించి ఎప్పటికప్పుడు ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నాడీ సింగర్.ప్రస్తుతం మాల్దీవ్స్ లోని బీచ్‌లు, ప్రకృతి అందాలన మనసారా ఆస్వాదిస్తున్నారు రాహుల్ సిప్లిగంజ్ దంపతులు. తమ వెకేషన్ కు సంబంధించి ఎప్పటికప్పుడు ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నాడీ సింగర్. ప్రస్తుతం బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్–హరిణ్యల ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# బాయిలోన బల్లి పలికే సాంగ్‌ను డిలీట్ చేయాలి



టాలీవుడ్ సింగర్ మంగ్లీ మరో వివాదంలో.. మంగ్లీ పై తెలంగాణవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగర్ మంగ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సింగర్ గా మారింది. తెలుగు సినిమాల్లో సాంగ్స్ పాడుతూనే.. ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ అదరగొడుతుంది. రీసెంట్ గా బాయిలోన బల్లి పలికే అనే సాంగ్ తో అదరగొట్టింది. ఈ సాంగ్ పై ఇటీవలే మేడిపల్లి స్టార్ ఆమె వ్యక్తి అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో మంగ్లీ పోలీసులను ఆశ్రయించింది. ఈ వివాదం ముగియక ముందే ఇప్పుడు మంగ్లీ మరో వివాదంలో చిక్కుకుంది. బాయిలోన బల్లి పలికే అనే సాంగ్ యూట్యూబ్ లో దూసుకుపోతుంది. మిలియన్ వ్యూస్ తో ఈ సాంగ్ యూట్యూబ్ ను షేక్ చేస్తుంది. ఎక్కడ చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. ఇన్ స్టాగ్రామ్ లో ఎక్కడ చూసినా ఈ సాంగ్ రీల్స్ తెగ చక్కర్లు కొడుతుంది. ఇప్పుడు బాయిలోన బల్లి పలికే అనే సాంగ్ పై తెలంగాణ ఫోక్ సింగర్స్, యాక్టివిస్ట్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ జానపద పాటలో ఆమె ఇతర రాష్ట్రాల సంస్కృతిని మిక్స్ చేసిందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ పాటను గుజరాత్, రాజస్థాన్ సంస్కృతి లో చిత్రీకరించాల్సి అవసరం ఏముందని తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ పాట డిలీట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ అలా చేయకపోతే దీనిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలంగాణ ఫోక్ సింగర్స్, యాక్టివిస్ట్లు హెచ్చరిస్తున్నారు. మరి దీవి పై మంగ్లీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# వామ్మో తనూజ ఏంటమ్మా ఆ మాటలు





బిగ్ బాస్ సీజన్ 9.. ముగింపు దశకు వచ్చేసింది. మరికొన్ని రోజుల్లో ఈ సీజన్ విన్నర్ ఎవరనేది తెలియనుంది. మరోవైపు గత వారం రోజులుగా హౌస్ లో ఫస్ట్ ఫైనలిస్ట్ టికెట్ కోసం తెగ పోటీపడుతున్నారు. వరుసగా రసవత్తరంగా జరుగుతున్న టాస్కులలో విన్నర్ గా నిలిచి ఫస్ట్ ఫైనలిస్ట్ అయ్యాడు కళ్యాణ్ పడాల. ఇదంతా పక్కన పెడితే.. ఈ సీజన్ టైటిల్ రేసులో ముందున్నది తనూజ. కానీ ఇప్పుడు తనూజ టార్గెట్ డీమాన్ వైపు తిప్పింది. కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య తీవ్ర స్థాయిలో గొడవలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇండైరెక్ట్‌గా డీమాన్ మీద తనూజ స్ట్రాటజీలు వేస్తుంది. ఇతర కంటెస్టెంట్స్ దగ్గర డీమాన్ గురించి ప్రవర్తిస్తుంది. అయితే ఇప్పుడు డీమాన్ హెల్త్ గురించి తనూజ చేసిన కామెంట్స్ పై నెటిజన్స్ సీరియస్ అవుతున్నారుకొన్నాళ్లుగా హౌస్ లో డీమాన్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. తాజాగా ఇందుకు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరలవుతుంది. డీమాన్ పవన్ మెడికల్ రూంకు వెళ్తుంటే తనూజ మాట్లాడుతున్న మాటలకు సంబంధించిన వీడియో ఇది. అందులో "డాక్టర్ కు చెప్పు పెద్ద సూది ఏమైనా ఉంటే గుచ్చేసి పంపమని. ఇక 3 వారాలు పైకి లేవకూడదు అలా చెప్పు" అంటూ తనూజ అరుస్తుంది. ఇప్పుడు ఈ వీడియోను షేర్ చేస్తూ తనూజ మీద ఫైర్ అవుతున్నారు డీమాన్ ఫ్యాన్స్.కంటెస్టెంట్ మీద ఎంత కోపం ఉంటే ఇలా అతడి ఆరోగ్యంపై కామెంట్స్ చేస్తారా..? మూడు వారాలు లేవకుండా ఉంటే నువ్వు కప్పు విన్ అవ్వాలనా.. ? అంటూ ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు తనూజ ఫ్యాన్స్ సైతం ఆమెకు సపోర్ట్ చేస్తున్నారు. కామెడీగానే మాట్లాడిందంటూ రియాక్ట్ అవుతున్నారు.

# పుష్ప–2'కు ఏడాది బన్నీ భావోద్వేగ పోస్ట్




అల్లు అర్జున్ హీరోగా నటించిన 'పుష్ప 2' చిత్రం విడుదలై శుక్రవారానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా పుష్ప సినిమా జర్నీని గుర్తు చేసుకున్నారు బన్నీ. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'పుష్ప సినిమా ఐదేళ్ల జర్నీ. నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. ఈ సినిమా విషయంలో ప్రేక్షకులు మాపై చూపించిన ప్రేమాభిమానాలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు ఎంతో ధైర్యాన్నిచ్చారు. అంతే కాదు అద్భుతమైన సక్సెస్‌ను అందించారు. అందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు, ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. ఈ సినిమాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమైన అందరికీ కృతజ్ఞతలు. సుకుమార్‌తో కలిసి వర్క్ చేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక జంటగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన సినిమా ఇది. 'పుష్ప' మొదటి భాగం 2021లో విడుదలై సూపర్‌హిట్ అయింది. అంతే కాదు అల్లు అర్జున్‌కి ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం తీసుకొచ్చింది. పుష్పకు కొనసాగింపుగా తెరకెక్కిన 'పుష్ప 2' గతేడాది డిసెంబర్ 5న విడుదలై రికార్డులు బ్రేక్ చేసింది. ఇప్పుడు ఈ చిత్రానికి మూడో భాగంగా 'పుష్ప3: ది ర్యాంపేజ్' ఉందని సుకుమార్ ఇప్పటికే వెల్లడించారు. దానికి సంబంధించిన కథ, పనులు కూడా పూర్తయ్యాయని నిర్మాతల్లో ఒకరైన రవిశంకర్ చెప్పారు.పుష్పరాజ్ పాత్రకు మీరు అందించిన అద్భుతమైన ఆదరణ మమ్మల్ని ముందుకు నడిపింది. ఈ సినిమాను ఇంత అద్భుతంగా, ప్రత్యేకంగా మార్చిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు. ఇలాంటి గొప్ప టీమ్‌తో పనిచేయడం ఎప్పుడూ ఒక గౌరవంగానే భావిస్తాను" అంటూ రాసుకొచ్చారు. అల్లు అర్జున్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.'పుష్ప 2'తో కనీవినీ ఎరుగని రికార్డులను సృష్టించిన అల్లు అర్జున్, తన తదుపరి ప్రాజెక్టులతో ప్రేక్షకులను మరింతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమా తరువాత తమిళ దర్శకుడు అట్లీతో కలిసి ఏకంగా పాన్ వరల్డ్ సినిమా చేస్తున్నారు. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ రేంజ్‌లో, ఒక సూపర్‌హీరో కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో దీపికా పడుకోణె హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794